మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 28 - ఏప్రిల్ - 2026 : పేజీలు 12

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు..



- పెట్రోల్ బంకులలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశం
- పలు పెట్రోల్ బంకులు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మిగతా 2లో

## రం(కు)గుల రంగమ్మ




- పోలీస్ బాసులూ.. చట్టాల మేరకు సస్పెండ్ చేయకుండా డిస్మిస్ సాధ్యమేనా ?
- పోలీసులు, హనీగ్యాంగ్ అక్రమాస్తుల రికవరీ మాటేంటి ?
- పోలీసులు వర్సెస్ హనీట్రాప్ గ్యాంగ్‌పై నేటికీ వీడని పలు సందేహాలు



ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా .. డిఎంహెచ్వో కార్యాలయ ప్రధాన గేటును మూసేసి టీ స్టాల్ మాటున తప్పుడు పనులకు అడ్డాగా రోడ్డు స్థలం ఆక్రమించి వైనం

**అనంతపురం, ఏప్రిల్ 27 మనంన్యూస్ :**

నీచులు, నీకృష్టులు, పరమ కిరాతకులు, దండుపాళ్యం గ్యాంగ్‌నే మించిన దందాకోరులు.. ఇలా వీరిని ఏ పదంలో సంభోదించినా తక్కువే. గతంలోనే **'మనం'** దినపత్రిక ఓ రెండు ఆ కథనాలను ఈ హనీ గ్యాంగ్‌లోని రంగమ్మపైన, రౌడీ షీటర్ రాజేష్‌పైన, బిజెపిలోని ఆ ముగ్గురు మహిళా కార్యకర్తలైన చంద్రకళ రాయల్, మల్లేశ్వరి, అనంతకుమారీలు రంగమ్మ సహకారంతో ఆమెకు ఉన్న రాజకీయ పలుకుబడితో అమాయకులైన అందమైన భర్త లేని ఆడపడుచులను ప్రలోభాలకు గురి చేస్తున్న విషయాన్ని ఉదాహరణకు రెండో రోడ్డులో ఓ కుట్టు పని చేసుకునే మహిళ వీడియో ఆధారంగా కథనాన్ని కూడా ప్రచురించాం. అయితే వీరికి అప్పట్లోనే పోలీసుల అండదండలు పూర్తిగా ఉండడంతో ఎవరూ పట్టించుకోలేదు. ఒకటి రెండు మీడియా తప్ప.. ఎవరు కూడా ఫోకస్ చేయలేదన్నది అక్షర సత్యం. అయితే ఈ హనీట్రాప్ గ్యాంగ్‌ను కూడా కొందరు మీడియా సోదరులు మాటేసి తెగవాదేసుకొని డబ్బు సంపాదించుకున్నారన్నది బహిరంగ విమర్శ. ఇలా డబ్బు సంపాదించుకున్న వారిలో మీడియాలో పని చేసే ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు కూడా ఉన్నారని, గతంలో బ్రోతల్ ట్రాప్‌లోనే ఆ తమ్ముడు అడ్డంగా దొరికిపోయి జైలు శిక్ష కూడా అనుభవించారన్నది చాలా మందికి తెలుసు. ఈ కోణంలో విచారణ జరిపితే, కాసింత మీడియాలో కూడా ప్రక్షాళన జరుగుతుందని పలువురు అభిప్రాయం.



నడిమివంక సర్కిల్ నుండి కళ్యాణదుర్గం రోడ్డుకు పోయే మార్గమధ్యంలో కనిపిస్తున్న ఈ భవంతి స్థలం రంగమ్మ అన్న వెంకటేశ్ ఓ ఆర్ఎంపికి విక్రయించినట్లుగా ఉన్న పైన డాక్యుమెంట్..
(అది కూడా బ్రాహ్మణ కులస్తున్ని హాని ట్రాప్ చేసి చంపి ఆస్తి రాయించుకుని)

### ఎవరికి మాస్క్ మస్కా ? సస్పెండ్ కాకుండా డిస్మిస్ సాధ్యమేనా..

అంత అర్ధరాత్రి.. అది కూడా మీడియా సమావేశం పెట్టకుండా

-మిగతా 2లో

- అన్న ఇటు తమ్ముడు ఆస్తులన్నీ వారి, వారి భార్య, బంధువుల పేర్ల మీదేనా ?
- పోలీసుల దర్యాప్తులో గోరంతే.. వెలుగులోకి రానిది కొండంత
- కసాయి మహిళలను 'కమల'పార్టీలో ప్రోత్సహించిందెవరు ?
- టీ స్టాల్, సెవెన్ హిల్స్ డాబా హోటల్ అడ్డాగా దబాయింపు దందాలు
- పదుల సంఖ్యలో హత్యలు, పోలీసుల దర్యాప్తులో ఒక్కటేనా వెలుగులోకి
- రూ.100కు పైగా కోట్లలో ఆస్తులు.. పోలీసులు చెబుతుంది ఒక్క కోటేనా ..
- 2020లోనే తిరుపతి హనీట్రాప్‌లో అడ్డంగా దొరికిన రంగమ్మ
- అందరికీ తెలిసినా.. అనంతలో పోలీసులు, మీడియా 100 శాతం ప్రోత్సాహం సందేహమేలా ?
- అన్ని రాజకీయ పార్టీల నీడలో 'రౌడీ రంగమ్మ'గా అలియాస్ 'చిన్ని'వేశాలు

## టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన న్యాయం జరిగింది



- బీసీలకు అధిక అవకాశాలు, పదవులు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం
- గత ఐదేళ్ల వైసీపీ పాలనతో పోలిస్తే ప్రస్తుత పాలనలో బీసీలకు మరింత ప్రాధాన్యం లభిస్తోంది
- బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది
- ఎంపి.అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఏప్రిల్ 27 మనం న్యూస్ :**
టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన న్యాయం జరిగిందని అనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపాడు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పై విధంగా తెలియజేశాడు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చి బీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించిన నాయకుడని, బీసీలను గుర్తించి వారిని చట్టసభల్లో రాణించేలా అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జిల్లా పరిషత్‌లలో బీసీలకు చైర్మన్ పదవులు లభించాయని ఆయన గుర్తు చేశారు. ఆదివారం అనంతపురంలో నిర్వహించిన బీసీ గర్జన సభలో వైసీపీ నాయకులు చేసినవ్యాఖ్యలువాస్తవాలకు దూరంగా ఉన్నాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విమర్శించారు. బీసీల ఎదుగుదలకు కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎన్టీఆర్ చూపిన మార్గంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నా రని, బీసీల కోసం ఆదరణ-1, ఆదరణ-2, ఆదరణ-3 వంటి పథకాల ద్వారా వృత్తి ఆధారిత కులాలకు పనిముట్లు అందించి ఆర్థికంగా వారిని బలోపేతం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు అచ్చెన్నాయుడు ని ఆసుపత్రిలో ఉన్న సమయంలో కూడా అరెస్ట్ చేసి ఇబ్బందులు పెట్టిన ఘటనలను

మిగతా 8లో

## ఉపాధి హామీ కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించండి



**అనంతపురం. ఏప్రిల్ 27 మనం న్యూస్ ప్రతినిధి :**
వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీలో జరుగుతున్న

మిగతా 2లో



- వేసవి దృష్ట్యా తాగునీరు,షామియానాలు, ఇతర సౌకర్యాలు ఉండాలి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఉపాధి హామీ పనుల పరిశీలన.. కూలీల కష్ట,సుఖాలు తెలుసుకున్న సునీత
- తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సునీత

# ఉపాధి హామీ కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించండి

ఉపాధి హామీ పనులను ఆమె సోమవారం ఉదయం పరిశీలించారు. కూలీలు ఎంత మంది హాజరయ్యాన్నది చూశారు. ఆ తర్వాత తానే స్వయంగా హాజరును నమోదు చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పనులు చేసేందుకు ఇబ్బందిగా ఉందని కూలీలు అన్నారు. వేసవిలో కూలీలకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల గురించి ఆరా తీశారు. షామియానాలు, తాగునీరు వంటివి కచ్చితంగా ఉండాలన్నారు. ఉదయం కొంత తొందరగా పనులు ప్రారంభించి.. త్వరగా ముగించేలా అధికారులు చూడాలన్నారు. 11తర్వాత బయట ప్రాంతాల్లో పనులు చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుదని.. దీనిని దృష్టిలో ఉంచుకుని పనుల కేటాయింపులు చేయాలన్నారు. కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఎప్పటికప్పుడు నీరు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించాలన్నారు. ఈ రెండు నెలల పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆమె వెంకటాపురం సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వేసవి కాలంలో పంటలకు నీరు అందిస్తున్నారా లేదా.. పంటలు ఎలా ఉన్నాయన్నది చూశారు. అలాగే భూగర్భజలం ఏమైనా తగ్గిందా అన్నది కూడా తెలుసుకున్నారు. పంటలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలన్నారు. కూలీలు కూడా ఉదయం, సాయంత్రం మాత్రమే పనిలో ఉండాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయని.. మధ్యాహ్నం వేళ పనులు చేయించవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు..

అనంతపురం, ఏప్రిల్ 27 మనం న్యూస్ ప్రతినిధి : పెట్రోల్, డీజిల్ ను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ హెచ్చరించారు. సోమవారం అనంతపురం నగరంలోని విజయనగర్ కాలనీలో హెచ్.పి (శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఆటోమొబైల్స్) పెట్రోల్ బంక్, శారద నగర్ లోని భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్, పంగల్ రోడ్ లోని పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఉన్న హెచ్.పి బంకులో వివరాలు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా అంటూ విఆర్ఓ, బంక్ యాజమాన్యంతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇండెంట్ పెట్టారా.. ఏదైనా సమస్య ఉందా.. ఈరోజు ఇండెంట్ పెడితే హెచ్.పి.సి.ఎల్ నుంచి పెట్రోల్, డీజిల్ రావడానికి ఎంత సమయం పడుతుంది.. ఎంత అమ్మారు, వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొందరగా సప్లై వచ్చేలా చూస్తాం.. ఇండెంట్ మీరు పెట్టాలి.. అమౌంట్ త్వరగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ బంకు యజమానులకు సూచించారు. ఎటువంటి బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడాలని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు పెట్రోల్ డీజిల్ వేసేలా ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నగరంలోని శారద నగర్ లో ఉన్న భారత్ పెట్రోలియం బంక్ ను తనిఖీ చేసి వినియోగదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. – ఎక్కువ మొత్తంలో క్యాన్ లలో, డ్రమ్ లలో తీసుకున్న వారు ఉన్నారా అని ఆరా తీసి.. అక్కడ విధులలో ఉన్న విలేజ్ రెవెన్యూ అధికారిని అడిగి రిజిస్టర్ లో నమోదు చేశారా అని జిల్లా కలెక్టర్ అడుగగా అలాంటిది ఏమి లేదని తెలిపారు. రెవెన్యూ పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండెంట్ పెట్టిన తర్వాత కంపెనీ నుండి ఆయిల్ నేడు వచ్చిందని డీలర్ ప్రతినిధులు తెలిపారు. పెట్రోల్ బంక్ లో పెట్రోలు వేయించుకుంటున్న వారితో మాట్లాడగా పెట్రోలు, డీజిల్ దొరకదేమో అని పలువురు ఎక్కువ మొత్తంలో ఫుల్ ట్యాంక్ పెట్టుకుంటున్నామని తెలుపగా... కలెక్టర్ సూచిస్తూ ఇలా ప్యానిక్ కొనుగోలు వలన కృత్రిమంగా ఇలాంటి కొరత ఏర్పడుతుందని, స్టాక్ కొరత లేదని సాధారణ కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తదనంతరం పంగల్ రోడ్ లో ఉన్న పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, ఇంచార్జి తహసీల్దార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.





# రం(కు)గుల రంగమ్మ !?


Presentation Endorsement:

రంగమ్మ అన్న వదినలైనా... అపర్ణ వెంకటేశ్వర్ల పేరు మీద అంత విలువైన భూమి ఎలా వచ్చిందో పరిశీలించండి...


INDIA NON JUDICIAL


INDIA NON JUDICIAL

ఆజాద్ నగర్ కళ్యాణ్ దుర్గం రోడ్డులోని బ్రాహ్మణ కులానికి చెందిన సుందరేశ శర్మ ( కర్నూల్లో ఆస్తి కోసం హనీ ట్రాప్ చేసి తగిలిట్టి చంపేశారు ) నుండి రంగమ్మ అన్న వెంకటేశ్వర్లు పేరు మీద... విలువైన భూమి ఇలా చేతులు మారింది

*(మొదటి పేజీ తరువాయి)*

నలుగురు పోలీసులను డిస్మిస్, మరికొందరిని ఉన్నత పోలీసు అధికారులు సస్పెండ్ చేశారు. అయితే సస్పెండ్ చేసిన వారి విషయంలో సందేహం లేదు. వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నది విచారణలో తేలుతుంది. ఇక్కడ ఉద్యోగంలో నుండి పూర్తిగా తొలగించబడిన వారి విషయంలోనే అనంతలో పెద్ద చర్చ నడుస్తుంది. సొంత శాఖ అధికారులు ఆయా తప్పు చేసిన సిబ్బందిపై శిక్ష వేయకుండా పాలుపోశారన్నట్లుగా జనంలో చర్చ నడుస్తుంది. ఆరోపణలు రాగానే లేదా 'సాక్ష్యాలు ఉన్నాయని భావించగానే' వెంటనే డిస్మిస్ చేయడం కుదరదట (ఒక దేశ రక్షణ, భద్రత విషయంలో తప్పా) ప్రభుత్వ ఉద్యోగులకు రాజ్యాంగం ఆర్టికల్ 311 కింద రక్షణ ఉంటుందని పలువురు సీనియర్లు చెబుతున్నారు.

**సాధారణంగా జరిగే ప్రాసెస్ ఇదినటా ?**

సస్పెన్షన్: తీవ్రమైన ఆరోపణలు ఉంటే, విచారణ జరిగేంత వరకు సస్పెండ్ చేయొచ్చు. ఇది శిక్ష కాదు, తాత్కాలిక చర్య మాత్రమే.

చార్జ్‌షీట్ అండ్ వివరణ : ఉద్యోగికి చార్జ్‌షీట్ ఇచ్చి, వివరణ అడగాలి.

విచారణ : డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ జరపాలి. సాక్ష్యాలు చూపించాలి, ఉద్యోగి వాదన వినాలి.

షోకాజ్‌నోటీసు : తప్పురుజువైతే, 'ఎందుకు డిస్మిస్ చేయకూడదో చెప్పు' అని ఫైనల్ నోటీసు ఇస్తారు.

డిస్మిసల్ ఆర్డర్ : అన్నీ అయ్యాకే డిస్మిస్ చేస్తారు.

**మినహాయింపులు – వెంటనే డిస్మిస్ చేసేది ఎప్పుడు ?**

ఆర్టికల్ 311(2) ప్రకారం ఈ 3 సందర్భాల్లో విచారణ లేకుండా డిస్మిస్ చేయొచ్చు.

1. క్రిమినల్ కేసులో శిక్ష పడితే: కోర్టు దోషిగా తేల్చి జైలు శిక్ష వేస్తే.
2. ప్రాక్టికల్‌గా సాధ్యం కాకపోతే: విచారణ చేయడం కుదరదని రాష్ట్రపతి/గవర్నర్ రాతపూర్వకంగా నిర్ణయిస్తే.
3. దేశ భద్రతకు ముప్పు: ఆ ఉద్యోగిని కొనసాగించడం రాష్ట్ర భద్రతకు ప్రమాదకరం అని రాష్ట్రపతి/గవర్నర్ భావిస్తే.

కాబట్టి కేవలం ఆరోపణలు లేదా అనుమానంతో ఈ విధంగా ఈ కోణంలో డిస్మిస్ చేయరట. 'న్యాచురల్ జస్టిస్' ప్రకారం ఉద్యోగికి తన వాదన వినిపించే అవకాశం ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయి. ఇది జనరల్ ఇన్ఫో మాత్రమే. స్పెసిఫిక్ కేసుఅయితేసర్వీస్ రూల్స్, డిపార్ట్‌మెంట్‌ని బట్టి మారుతుంది. అయితే ఇదేమీ లేకుండా హడావిడిగా రాత్రికి రాత్రి ఆ నలుగురిని డిస్మిస్ చేయడం వెనుక వారిని తప్పించే ఆంతర్యం (కోర్టుకు వెళ్లి మళ్లీ ఉద్యోగం తెచ్చుకునేలా) కూడా లేకపోలేదన్న విమర్శలు ఉన్నాయి. అయితే తప్పు చేసిన ఆ పోలీసులను ఎందుకుకస్టడీలోకితీసుకోలేదు, వారిని ఎందుకు తమదైన స్టైల్‌లో విచారించి జడ్జి ముందర పెట్టలేదు, ఇంత పెద్ద తప్పు చేసిన ఎందుకు వీరికి జైలు శిక్ష వేయలేదు. ఆ పోలీ సులను డిస్మిస్‌తోసరిపెట్టివదిలేస్తారా.. వారి అక్రమాస్తుల ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోదా.. అంటూ విభిన్న వాదనలు జనం నుండి వినిపిస్తున్నాయి.

**టీస్టాల్, సెవెన్ హిల్స్ డాబా అడ్డాగా దబాయింపు దందాలు :** హంపాపురం బెంగళూరు హైవే సమీపంలోని సెవెన్ హిల్స్ డాబా హోటల్‌ను రంగమ్మ అలియాస్ చిన్ని లీజుకు తీసుకున్న విషయం చాలా మందికి తెలుసు. అక్కడి నుండే అధికశాతం ఈ హనీట్రాప్‌కు సంబంధించిన దందాలు జరిగేవని సమాచారం. దీనికి తోడు ఈ హానిట్రాప్‌కు లింకుగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న రాజేష్ టీ స్టాల్ కేంద్రంగా వ్యవహారాలు నడిపే వారిని సమాచారం. ఉదాహరణకు ఓ సంఘటన ఇలా వెలుగులోకి.. అభం శుభం తెలియని ఒక బ్రాహ్మణ కులానికి చెందిన సుందరేశ శర్మ, ఆజాద్ నగర్, డోర్ నెంబర్ 6/ 817.. ఆ విలువైన స్థలం మీద కన్నేసి హనీట్రాప్ చేసి ఆస్తి రాయించుకుని, ఏకంగా కర్నూల్లో దహనం చేశారట రంగమ్మ ఆమె అన్న ఈ విషయం అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా 'మనం'కు అందింది. ఈ హనీట్రాప్ గ్యాంగ్ చేసిన వేషాలకు పాపం ఆ బ్రాహ్మణ కుటుంబం నేటికి కూడా సమాజంలో కనిపించకుండా పోయిందని పలువురి అభిప్రాయం. వారికి న్యాయం జరగాల్సి ఉంది. అదేవిధంగా రాప్తాడులో వీరు కురుబ కులానికి చెందిన ఒక యువకుడిని ఒక అమ్మాయిని ప్రేమించాడన్న విషయంలో డబ్బు తీసుకొని హత్య చేశారని కూడా ఆ నియోజకవర్గంలో చాలా మందికి తెలుసు. అయితే స్థానిక ప్రజాప్రతినిధులతో వీరు తీసుకున్న ఫోటోలు కారణంగా చాలా మంది వీరిపై ఫిర్యాదు చేసేందుకు అప్పట్లోనే వెనకడుగు వేశారని సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే..

**కమలంలో కషాయం..?** ఎవరీ అనంత కుమారి ! మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ రిటైర్డ్ అయిన కృష్ణమూర్తి సతీమణిగా అనంత కుమారికి పేరు ఉంది. ఈమె కూడా హనీట్రాప్‌లో నిందితురాలు. ఈమెకు బిజెపిలోని కొందరు ముఖ్యులు గతంలోని ఈమెపై పలు కేసులు ఉన్నప్పటికీ, మొదటి రోడ్డు పవిత్రమైన శివాలయంలో డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు. అదే బిజెపిలోని ఓ నేత ఈమెతో బాగా డబ్బు లావాదేవీలు జరిపి (ఫోన్ పే బైకాష్) వార్డు కార్పొరేటర్‌గా పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాడట. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఒక్కొక్కటి హనీట్రాప్ గ్యాంగ్ సభ్యుల అరాచకాలు వెలుగులోకి వస్తున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఎప్పటి కప్పుడు తాజా సమాచారాన్ని 'మనం'న్యూస్ పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తుంది.

# వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- సంస్కృతి సేవా సమితి ద్వారా ప్రజలకు సేవలు చేరువ చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్
- సేవలో సరికొత్త దిశడ వికలాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు
- 29న ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 27, మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని వికలాంగుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు తీసుకున్న ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి సౌజన్యంతో, ప్రపంచ ప్రఖ్యాత భగవాన్ మహావీర్ వికలాంగ సహాయత సమితి హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం భాగంగా సోమవారం ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో వికలాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాల కొలతల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించి, మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా సంకల్పం వల్లనే ఇలాంటి అరుదైన కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ తేదీ మంగళవారం రోజున కూడా వికలాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాల కొలతలు కొనసాగుతా యని, 29వ తేదీన స్వయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి చేతుల మీదుగా కృత్రిమ కాళ్లు, చేతులు మరియు ఇతర సహాయక పరికరాలు ఉచితంగా పంపిణీ చేయబడతా యని తెలిపారు. అర్హులైన ప్రతి వికలాంగుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తన జీవన విధానాన్ని మరింత సులభతరం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరంనియోజకవర్గంలోజరుగుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సార్థక మార్పులు తీసుకొస్తున్నాయని హరీష్ బాబు అన్నారు. ముఖ్యంగా వికలాంగులు సమాజంలో వెనుకబడిపోకుండా వారికి అవసరమైన సహాయక పరికరాలను ఉచితంగా అందించడం ద్వారా స్వయం సమర్థులుగా ఎదగడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుండడం విశేషమని ఆయన పేర్కొన్నారు. సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వికలాంగులు హాజరై, వైద్య నిపుణుల వద్ద నమోదు చేసుకుని తమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ అవయవాల కొలతలు ఇచ్చారు. వైద్యుల బృందం ప్రతి లబ్ధిదారుని సమగ్రంగా పరిశీలించి, వారికి సరైన పరికరాలు అందేలా వివరాలు సేకరించింది. మొదటి రోజునిర్వహించిన ఓపీడీలో మొత్తం 102 మంది నమోదు కాగా,మోకాలి పైభాగం సమస్యలతో 34 మంది, మోకాలి కిందిభాగంసమస్యలతో38మంది,కాఫో (మోకాలు-చీలమండ-పాద ఆర్థోసిస్) కోసం 9 మంది, ట్రైసైకిళ్ల కోసం 5 మంది, కృత్రిమ చేతుల కోసం 12 మంది, ఊతకర్రల కోసం 4 మంది తమ వివరాలు నమోదు చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వికలాంగులకు ఈ కార్యక్రమం ద్వారా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అత్యాధునిక సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని, ఇది మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వికలాంగుల జీవితాల్లో కొత్త ఆశలు నింపబడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు, భగవాన్ మహావీర్ వికలాంగ సహాయత సమితి హైదరాబాద్ శాఖ సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు ఓబులేసు, పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విపరీతమైన కాలుష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం



## పట్టించుకోని సంబంధిత అధికారులు

**లేపాక్షి, ఏప్రిల్ 27 (మనంన్యూస్):** లేపాక్షి మండలంలోని చోళ సముద్రం గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న ఒక ప్రైవేటు టైర్ల ఫ్యాక్టరీ కారణంగా తీవ్ర కాలుష్యం ఏర్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నెలకొంది. ఫ్యాక్టరీ కార్యకలాపాల వల్ల గాలిలోకి ప్రమాదకర రసాయనాలు విడుదలవుతూ పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు తీవ్ర విమర్శలు గుప్పి స్తున్నారు. "అధికారులునిద్రమత్తులో ఉన్నట్టున్నారు" అంటూ వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ సమీప గ్రామాల్లో ఇటీవల అనారోగ్య సమ స్యలు పెరిగినట్లుసమాచారం. అలాగేహైవేపై ప్రయాణించే వాహనదారులు కూడాదుర్వాసన, కాలుష్యం కారణంగా అస్వస్థతకు గురవుతున్నట్లు చెబుతున్నారు. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, ఫ్యాక్టరీ యాజమాన్యం పగటి సమయంలో కార్యకలాపాలను తగ్గించి, అధికారుల దృష్టికి చిక్కకుండా రాత్రివేళల్లో పూర్తి స్థాయిలో పనులు నిర్వహిస్తోంది. ముఖ్యంగా పాడైన టైర్లను మరిగించి ముడి రబ్బరు ద్రావకాన్ని వేరు చేసే ప్రక్రియలో పర్యావరణానికి హానికరమైన వాయువులు గాలిలోకి విడుదలవుతున్నాయి. ఈ కాలుష్యం కారణంగా గాలి నాణ్యత దిగజారడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవడానికే ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తలనొప్పి, కళ్ల మంట, శ్వాసకోశ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కాలుష్య నియంత్రణ అధికారులు స్పందించి ఫ్యాక్టరీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగారాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి వేడుకలు



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** గతంలో అమరావతిని రాజధానిగా పాలించిన జామిందరు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతిని అధికారులు, కూటమి నేతలు ఘనంగా జరిపారు. సోమవారం సోమందేపల్లి లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో,రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పట్లో అమరావతిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. 1761 ఏప్రిల్ 27 నుండి,1817 ఆగస్టు 17 వరకు అమరావతిని రాజధానిగా కృష్ణ గుంటూర్ ప్రాంతాలను పరిపాలించిన జమీందారు, వాసిరెడ్డి నాయకరాజులలో ప్రసిద్ధి పొందిన ప్రభువుగా గుర్తించ బరడం జరిగిందన్నారు. అమరావతి సంస్థాన పోషకుడిగా, పాలకుడిగా, కవి పండిత పోషకుడిగా, మంచి పరిపాలన దక్షుడిగా పేరు గడించడం జరిగిందన్నారు. ఆయన హయాంలో వందకు పైగా దేవాలయాలను నిర్మించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాగేచెరువు సర్పంచ్ నరసింహ మూర్తి,తెదేపా నాయకులు సూరి, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు కిష్టప్ప, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదింతల ఆలోచన

- ఆర్డీటి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ప్రభుత్వ, ప్రైవేటు పది విద్యార్థులకు సువర్ణవకాశం
- పరీక్ష లేకుండా మెరిట్ ఆధారంతో ఎంపిక

**బత్తలపల్లి, ఏప్రిల్ 27 మనం న్యూస్ :** ఆర్డీటి సంస్థ తీసుకున్న నిర్ణయంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనంద వ్యక్తం చేస్తున్నారు. గతంలో 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మాత్రమే సెట్ పరీక్షలు నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచితంగా విదభ్యాసం చేయించేవారు. కానీ ఈ సంవత్సరం నుంచి సంస్థ వినూత్న కార్యక్రమం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అక్షం వ్యక్తం చేస్తున్నారు.ఎలా ఎంపిక చేస్తారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత అయిన ఆర్డీటి సంస్థ సహకారంతో ఇంటర్మీడియట్ చదువుకోవాలనే విద్యార్థులు సంస్థ అందించే ..స్పెషల్ స్కాలర్షిప్ ( ఉపకార వేతనాలు)కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులందరూ కూడా అర్హులే. ఫలితాలు వెలువడిన వెంటనే స్టేట్ సిలబస్ లలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు520/600,ప్రైవేటుపాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 550/600 మార్కులు సాధించాలన్నారు. అలాగేసీబీఎస్సి సిలబస్ లో 450/500 ఆపై మార్కులుసాధించిన విద్యార్థులు సెమీ స్కాలర్షిప్ ప్రోగ్రామ్కు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అర్హులు ఎవరు..ఆర్డీటి ప్రాజెక్టు ప్రాంతంలో నివసించే అన్ని కుటుంబాల విద్యార్థులు ఈ పథకానికి అప్లైచేసుకోవచ్చు అయితే స్పెషల్స్కాలర్షిప్కు దరఖాస్తుచేసుకోవడానికి తెల్లరేషన్కార్డుకలిగిన కుటుంబాలవిద్యార్థులుమాత్రమేఈస్కాలర్షిప్ అర్హులన్నారు. దరఖాస్తు ఎలా చేసుకోవాలి...దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థుల ఆధార్ కార్డు, పదో తరగతి ఉత్తీర్ణత అయిన ఆన్లైన్ మార్కులు జాబితా, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు నకలు, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కొత్త రేషన్ కార్డు నకలు, విద్యార్థుల ఫొటో , కుల ఆదాయం ధ్రువీకరణ పత్రాల నకలు జత చేయాలన్నారు.

**మార్కుల ఆధారంతో ఎంపిక చేస్తాం: హనుమంతప్ప రీజనల్ డైరెక్టర్**



10వ తరగతి మార్కులు ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని వివరించారు. ఒకవేళ విద్యార్థులకు సమాన మార్కులు వచ్చినా సైన్సు గణితం మార్కుల ఆధారంగాఎంపిక చేయబడుతుంది. మంచి మార్కులు వచ్చినప్పటికీ కుటుంబం ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుప్రైవేటుసంస్థలలో మంచిస్థాయిలో ఉన్న కుటుంబాలవిద్యార్థులు అర్హులుకాదని కేవలం నెలకురూ.15వేల లోపు వేతనంగలచిరుద్యోగులు మాత్ర మేఈపథకానికిఅర్హులుఅన్నారు. వేతనధ్రువీ కరణపత్రంసమర్పించాల్సిఉంటుందని వివరించారు.

# అవగాహనతోనే క్షయ వ్యాధి నిర్మూలన

**బత్తలపల్లి, ఏప్రిల్ 27 మనంన్యూస్ :** క్షయ వ్యాధిని అవగాహనతోనే నిర్మూలించవచ్చని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సూచించారు. సోమవారం మండలం పరిధిలోని ముస్టూరు గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ ఆవరణంలోమొబైల్ హ్యాండిల్ డిజిటల్ వైద్య శిబిరం ఏర్పాటు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిబి ముక్తభారత్ లో భాగంగా 2030 నాటికి క్షయ వ్యాధి రహిత సమాజం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ క్షయ వ్యాధిపై అవగాహన, క్షయవ్యాధి సోకే అవకాశం ఉన్నవారికి ఉచితంగా మొబైల్ హ్యాండిల్ డిజిటల్ ఎక్స్ రే ద్వారా 110 మందికి తీయబడింది. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే క్షయవ్యాధిని పూర్తి నిర్మూలించవచ్చు ఇందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయితే, ఉచితంగా ఆరు నెలల పాటు మందులు పోషకాహారము ఇవ్వబడును,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అశ్వర్థనారాయణ, బాషా,ఎరుకలప్పఆరోగ్య కార్యకర్తలు- డేవిడ్, మాలతి ఎంఎల్హెచ్పీఎస్హేమ,శిరీషశ్రావణి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..



# ప్రజా సేవలే బీజేపీ బలం

■ తంబాపురంలో 20కి పైగా కుటుంబాల బీజేపీలోకి చేరిక ■ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వ విశ్వాసంతో పార్టీలోకి చేరిక:హరీష్ బాబు



**బత్తలపల్లి, ఏప్రిల్ 27 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, తంబాపురం గ్రామంలో సోమవారం రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీకి చెందిన స్థానిక నాయకులు బ్యాళ్ల ఆదినారాయణ, రవీంద్ర ఆచారి ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాలకు పైగా భాజపాలోకి చేరాయి. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు తంబాపురం గ్రామంలో మన ఊరుమన జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ నాయకులతో కలిసి హరీష్ బాబు బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్రి సత్యకుమార్ యాదవ్, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవలు బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై అనేక కుటుంబాలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి బీజేపీ తరఫున హృదయపూర్వక స్వాగతం తెలిపారు. అలాగే మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా రైతుల అభివృద్ధి కోసం బత్తలపల్లి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, సంస్కృతి సేవా సమితి సౌజన్యంతో1000 మందికి ఉచిత కంటి పరీక్షలు, 396మందికికంటిశుక్లం(క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు, నియోజకవర్గంలోని 2వేల మంది ప్రభుత్వ పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ మేళాలు నిర్వహణ, బ్యాంకింగ్ ఐఏఎస్ కోచింగ్ కార్యక్రమాలు, వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ ఈ అభివృద్ధి కార్యక్రమాల వల్ల ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక వసతులు వంటి రంగాల్లో సమగ్ర పురోగతి కనిపిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వానికి ప్రత్యేకత అని హరీష్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలం బీజేపీ అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు కేసనపల్లి వెంకట చౌదరి(పిల్లచౌదరి), బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు,మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా, మాజీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, బత్తలపల్లి మండలం సింగిల్ విండో చైర్మన్ ఆకులేటి వీరనారప్ప, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి,బీజేవైఎంనరేష్, కప్పల సుదర్శన్,కావేటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 27 మనం న్యూస్ :** మండలంలోని పందిపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న హ్యాండ్ హెల్డ్ ఎక్సరే కార్యక్రమాన్ని జిల్లా లెప్రోసి మరియు టి. బి అధికారి డా. అనుపమ జేమ్స్ సోమవారం తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టి. బి వ్యాధికి గురైయ్యే అవకాశాలు ఉన్న వారిని ఎంతమందిని గుర్తించారు, ఎంతమందికి ఎక్సరేలు తీశారు, ఎంతమందికి ఎక్సరే అసాధారణ స్థితి లో ఉంది అనే విషయాల పై అడిగి తెలుసు కోవడం జరిగింది. అలాగే ఎక్సరేలో అసాధారణ స్థితి లో ఉన్న వారికీ తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంకా జిల్లా టి. బి వైద్యాధికారి డా.ప్రణయ్, డిటిసిసిబ్బందిమల్లికార్జున, నాగేంద్ర,ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర,పవన్, రవి, ఆరోగ్య సహాయకులు రాజశేఖర్, చంద్రశేఖర్, సిహెచ్ఓ అరుణబాయి, ఏఎన్ఎం చందుబాయ్, ఆశాలు త్రివేణి, జమున, గంగరత్న పాల్గొనడం జరిగింది. అలాగే స్థానిక నాయకుడు శ్రీనివారెడ్డి పాల్గొన్నారు.



## శివాలయమునకు విరాళం



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 27 మనం న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయినగర్ లో వెలిసిన సాయిబాబా గుడి ఆలయంలో గల శివాలయమునకు ఏసీవేయించడం 40వేల రూపాయలుదాత పిన్ను సురేష్ఆమోదం తెలి పారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా సేవా సమితి, అధ్యక్షులు సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శికృష్ణమూర్తి, ఉపకార్యదర్శి రామాంజనేయులు కోశాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ దైవకార్యానికి ఇటువంటి సేవా కార్యక్రమాన్ని విరాళంగాఇవ్వడం సంతోషించదగ్గ విషయమనివారుతెలిపారు. అనంతరం దాతపేరిటన ప్రత్యేకపూజలు,అర్చనలుఅనంతరం సన్మానించారు.

## పెట్రోల్ బంకులకు ప్రత్యేక అధికారుల కేటాయింపు

ప్రతి లబ్ధిదారునికి కావాల్సిన డీజిల్ పెట్రోలు కంపెనీ



**బత్తలపల్లి,ఏప్రిల్ 27 మనం న్యూస్:** పెట్రోలు డీజిల్ కొరత లేకుండా నిరంతరం నిగ ఉంచడానికి ప్రత్యేక అధికారులను కేటాయించినట్లు డీప్యూటీ తహసిల్దార్ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యుద్ధాల వల్లపెట్రోల్డీజిల్ సరఫరాలో అంతరాయం జరిగినప్పటికీ కూడా క్షేత్రస్థాయిలో సరఫరా లోటుపాట్లు లేకుండా ఉందన్నారు. అయితే బంకు యజమాన్యాలు కృతిమ కొరత సృష్టించకుండా నిరంతరం నిగా ఉంచడానికి ప్రతిభకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించి నిరంతరం ఆ బంకుపై నిఘా ఉంచి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పెట్రోలు, డీజిల్ సరఫరా జరుగుతుందన్నారు. పుకార్లను ఎవరు నమ్మకుండా మీ బండ్లకు పెట్రోల్ బంకులు వద్దకు వెళ్లి కావాల్సిన ఆయిల్ వేయించుకోవాలన్నారు. అయితే నిబంధనల ప్రకారం గా ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు బంకుల వద్ద నిఘా పెట్టి బయటకు వెళ్లకుండా చూస్తున్నామని వివరించారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**పెనుకొండ ఏప్రిల్ 27 మనం న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారభించినట్లు ప్రిన్సిపల్ బి ఎస్ చాందిని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3వ తరగతిలో 40 సీట్లకు గాను ఎస్టీ 32,ఎస్సీ5, బీసీ 2, ఓసీ1, 4వ తరగతిలో ఎస్టీ 39, 5వ తరగతిలో ఎస్టీ 37, 6వ తరగతిలో ఎస్టీ 33, 7వ తరగతిలో ఎస్టీ18, 8వ తరగతిలో ఎస్టీ 10, 9వ తరగతిలో ఎస్టీ 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ల కోసం ఫోన్ నెంబర్ 9441032053 ను సంప్రదించాలని ఆమె కోరారు.

## శ్రీ వీరతాయమ్మ జల్ది మహోత్సవంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,ఏప్రిల్ 27,మనంన్యూస్:** మడకశిర మండలం దొడ్డేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటిగర ఎమ్మెనారు గోత్రం నకు చెందిన వారి ఇంటి ఇలవేల్పు శ్రీ వీరతాయమ్మ జల్ది మహోత్సవం,అదేవిదంగా మడకశిర పట్టణంలోని వద్రపాళ్యం శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం వేడుకల్లో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్,మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు చోట్ల వారు ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు యావన్మశీది భక్తులకు,కుంచిటి వక్కలిగా ఎమ్మెనారు గోత్రం నకు చెందిన సోదర సోదరి మణులకు వారు శుభాకాంక్షలు తెలియజేసారు.తమ ఆహ్వానం మన్నించి అమ్మ వారి జల్ది మహోత్సవం,శ్రీ వెంకటేశ్వర స్వామివార్షికోత్సవంలోపాల్గొన్నవారికి శాలువా కప్పి,పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపిబిసిసెల్ ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షుడు నగరాజు,వడ్డే రఘురాం, గుడిబండ జనసేన పార్టీ అధ్యక్షులుమంజు నాథ్, రామ్, రాజు, కంబాలపల్లి శీన, దొడ్డేపల్లి రమేష్, జగన్నాథ్, పాల్గొన్నారు.



## దొడ్డేపల్లి శ్రీ ఈరతాయమ్మ జల్దిమహోత్సవంలో అధ్యక్షుడు అనంతరాజు



**మడకశిర,ఏప్రిల్ 27,మనంన్యూస్:** మడకశిర మండలం, దొడ్డేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటిగర ఎమ్మె నారు గోత్రంనకు సంబందించిన వారి ఇంటి ఇలవేల్పు శ్రీ ఈరతాయమ్మ జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించిన అమ్మ వారి జల్ది మహోత్సవంలో మడకశిర నియోజక వర్గం కుంచిటిగర సంఘం అధ్యక్షులు,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా కుంచిటిగర సోదర సోదరి మణులు పూర్ణకుంభముల తో ఘన స్వాగతం పలికారు.అమ్మ వారి జల్ది మహోత్సవం ప్రత్యేక పూజలో పాల్గొని మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం వారు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి గుడికట్టకు సంబంధించిన అన్న దమ్ములందరికి అయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కుంచిటిగర ఎమ్మెనారు గోత్రంనకు సంబందించిన అన్న దమ్ములు,అక్క చెల్లెమ్మలు,నెంటరు,కులబాందవులు తదితరులు,అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలల భద్రతపై దృష్టి సారించండి

ఎస్సై సుధాకర్ యాదవ్



**సోమందే పల్లి టౌన్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** పాఠశాల భద్రత, ఆస్తుల పర్యవేక్షణలో మండల అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని మండల ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల భద్రతపై సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా తాసిల్దార్ మారుతి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, సోమందేపల్లి ఎంఈఓ 2 ఆనంద్ బాబు, పలు పాఠశాలల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు, సూచనలు తెలియజేశారు. ప్రతి పాఠశాలలో ఉన్న విలువైన వస్తువులను భద్రంగా నిల్వ చేయాలన్నారు. పాఠశాల భద్రతపై బాధ్యతను ఆయా పాఠశాలలో హెడ్మాస్టర్లు, స్కూల్ కమిటీ చైర్మన్ లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ భాగస్వాంగా తీసుకోవాలన్నారు. వీరికి మండల తాసిల్దార్ , ఎంపీడీవో, ఎంఈఓ, ఎస్.ఐ తదితరులు సహకరించడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల అవసరాల రీత్యా వాచ్మన్ ను నియమించాలన్నారు. రెండు మూడురోజులలోహెడ్మాస్టర్లతో కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజ్ను ప్రతిరోజూ మానిటరింగ్చేయడం జరుగుతుం దన్నారు .హైస్కూల్స్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ లను పోలీస్‌స్టేషన్‌స్థాయిలోపర్యవేక్షించడం జరుగుతుం దన్నారు.పాఠశాలపరిసరప్రాంతాల్లో ఉన్నకొళాయిలు ఇతర విలువైన వస్తువులు దెబ్బతినకుండా ఉండేందుకు అవసరమైన చోట సోలార్ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి,వాటి పర్యవేక్షణను పోలీస్ స్టేషన్ నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ చర్యల ద్వారా పాఠశాలల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులు కోరారు.ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ' ముగిసిన సౌత్ జోన్ షూటింగ్ పోటీలు




- క్రీడాకారులన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి... పాఠశాల సీఈవో ప్రతాప్ రెడ్డి
- క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు... ఏ.జీ.ఎం. శంకర్ నారాయణ
- సౌత్ జోన్ షూటింగ్ బాల్ విజేతలుగా ఆంధ్ర ప్రదేశ్ బాల బాలికల జట్లు

**గార్లదిన్నె ఏప్రిల్ 27 మనం న్యూస్ :** గత రెండు రోజులుగా సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం నందు ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న ఐదవ సబ్ జూనియర్ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా సోమవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీ.ఈ.వో ప్రతాపరెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని నిత్యం క్రీడలు సాధనం చేయడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ఏ.జీ.ఎం.శంకర్నారాయణ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని , క్రీడల వలన ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశరాముదుని ప్రత్యేకంగా శాలువాతో అభినందించారు. పోటీలకు సహకరించిన హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జి.ఎం. సుబ్బారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అబ్జర్వర్ చంద్రశేఖర్ , పోటీల నిర్వాహకుడు నాగరాజా , కోశాధికారి విజయ్ కుమార్ , సభ్యులు నాగరాజు , శౌరి కుమార్ , సీనియర్వ్యాయామఉపాధ్యాయులుజ్యోతి , సునీత, సరిత, జానకి , నాగవేణి , తేజస్విని తదితరులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో విజేతలుగా ఆంధ్ర ప్రదేశ్ , ద్వితీయ విజేతగా పుదుచ్చేరి , తృతీయ విజేతగాతెలంగాణజట్లునిలిచాయి. బాలికల విభాగంలోవిజేతగాఆంధ్రప్రదేశ్,ద్వితీయవిజేతగా పుదుచ్చేరి తృతీయ విజేతగా కర్ణాటక జట్లు నిలిచాయి.



## కుమారుడి వివాహంనకు మంత్రి,ఎంపి ఇంచార్జీలకు ఆహ్వానం

– మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి



**అమరాపురం,ఏప్రిల్ 27,మనంన్యూస్:** అమరాపురం మాజీ జడ్పీటీసీ,టిడిపి మోస్ట్ సీనియర్ నాయకుడు,ప్రస్తుత టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కె.నరసింహమూర్తి తన రెండవ కుమారుడు సురేష్ యాదవ్ వివాహం మే 3న ఆదివారం అమరాపురంలో జరిగే శుభ వివాహంనకు హాజరు కావాలని కోరుతూ జిల్లా కేంద్రమైన అనంతపురంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ,హిందూపురం ఎంపి బీకే పార్థసారథి,ధర్మవరం టిడిపి ఇంచార్జీ పరిటాల శ్రీరామ్,మడకశిర ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు భార్య ఎంఎస్ ఉమాదేవి, తదితరులను నరసింహామూర్తి(కె ఎన్ఎం) వారి వారి నివాసలలో మర్యాదపూర్వకంగా కలసి పెళ్లి పాత్రికను అందించి తన రెండవ కుమారుడు సురేష్ యాదవ్ వివాహంనకు తప్పకుండ హాజరై నూతన వధు వరులను ఆహ్వానించాలని కోరుతూ ఆహ్వానించారు. వీరి వెంట అమరాపురం టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ ధనుంజయ,కుంచిటిగర సంఘంనాయకుడు రఘు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం సాగు... ప్రజారోగ్యం బాగు..

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** క్రిమిసంహారక మందులు పిచికారి చేయకుండా ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన వాటిని పిచికారి చేసి పంటలను సంరక్షించుకోవడంతో ప్రకృతి సిద్ధంగా పండించిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం మండలం రేగాటిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై రైతు సేవాకేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ మరియు హాఫ్ మూన్ మోడల్స్,ఏ గ్రేడ్ మోడల్ గురించి వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది...ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో వర్షాభాగం పరిస్థితులు ఉన్నప్పుడు ఐదు ప్రధాన పంటలకు సంబంధించిన విత్తనాలను మరియు బయో డైవర్సిటి కి సంబంధించిన విత్తనాలు బీజామృతం ,బంకమన్ను పొడి ,ఘన జీవామృతం బూడిదలతో లేపనం చేసి విత్తడం జరుగుతుంది .దీనివల్ల విత్తనాలు మొలకతే గుణం దెబ్బతినకుండా తొలకరి వర్షాలు పడినప్పుడు విత్తనాలుమొలకెత్తడంజరుగుతుంది. సంవత్సరం పొడుగునా పంటలతో భూమి కప్పి ఉంచడం జరుగుతుంది. హాఫ్ మూన్ మోడల్ వలన భూమి కోత గురి కాకుండా వర్షపు నీరు నిల్వ ఉంచడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ఏఈఓ అశ్విని, రైతు సేవ కేంద్ర సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆదినారాయణ, హరికుమార్, ఓబులేసు, పకీరప్ప ,ఉగ్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి..

జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం ఏప్రిల్ 27 మనం న్యూస్ ప్రతినిధి:** ప్రజల అర్జీలకు త్వరిత గతిన పరిష్కారం చూపాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి. జగదీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పీ.జీ.ఆర్.ఎస్. కార్యక్రమం జరిగింది. మొత్తం 150 పిటీషన్లు స్వీకరించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎస్పీ జగదీష్ ప్రజల నుండి వివిధ సమస్యలపై 150 అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకుఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు, వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ సహకారంతో ఉచిత భోజన వసతి కల్పించారు. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈసందర్భంగాప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి,ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకూడదు



**ఆత్మకూరు ఏప్రిల్ 27 మనంన్యూస్ :** అసలే వేసవికాలం తాగునీటి యద్దన రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని ఎంపీడీవో లక్ష్మి నరసింహ అన్నారు సోమవారం మండల పరిధిలోని వేపచెర్ల వీడి తండావి ఈ తండా గ్రామాలను ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ జేఈ శివకుమార్లు సందర్శించి పర్యటించారు పర్యటించారు గ్రామంలో తాగునీటి సమస్యల గురించి ప్రజలతో తెలుసుకున్నారు అనంతరం స్థానిక సచివాలయ కార్యాలయం నందు పంచాయతీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు గ్రామ సమస్యలపై చర్చించారు ప్రధానంగా తాగునీటి సమస్యలు ఏర్పడకుండా తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు నీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకొని చర్యలు తీసుకోవాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు ప్రభుత్వం ద్వారా చేపట్టిన జలధర జలహారతి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులను గురించి చర్చించారు

## పెనుకొండలో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి సవిత

**పెనుకొండ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలనుంచి వినతిపత్రాలుస్వీకరించారు. ఈ సంద ర్భంగా ప్రతి అర్జీపై సంబంధిత అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా కట్టుదిట్టమైనచర్యలుతీసుకోవాలని స్పష్టంచేశారు. ప్రజలసమస్యలనుప్రాధా న్యతగా తీసుకునిపారదర్శకంగా పరిష్కరిం చేందుకు కూటమి ప్రభుత్వం కట్టు బడిఉందని,వివిధ గ్రామాలనుంచివచ్చిన ప్రజలుభూసంబంధిత వివా దాలు, పింఛన్లు ,రేషన్ కార్డులు,తాగునీటి సమస్యలుతదితరఅంశాలపై తమ వినతి పత్రాలు సమర్పించారు. ప్రజలతోనేరుగామమేకమై ప్రజలసమస్యలను తెలుసు కోవడం ద్వారా వేగవంతమైన పరిష్కారం అందించగలమని మంత్రి సవిత తెలిపారు.




## మాంఛూఫెర్రర్‌ను సత్కరించిన బీసీఆర్ దాస్



**అనంతపురం, ఏప్రిల్ 27 మనంన్యూస్ :** దళిత సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు, రాజకీయ పార్టీల సమిష్టి కృషితో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఆర్డిటికి ఎఫ్‌సిఆరపి మంజూరు చేయడంతో.. ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఆర్డిటి డైరెక్టర్ మాంఛూఫెర్రర్ ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ.. ఆర్డిటికి ఎఫ్‌సిఆరపి మంజూరుకు జిల్లాలో చేపట్టిన ఉద్యమాల ఫలితంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు చొరవ చూపి అనేకమార్లు కేంద్రంతో చర్చించి, చివరకు మంజూరు చేయించడం అభినందనీయమని, వారికి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎఫ్‌సిఆరపి రెన్యువల్ కోసం జిల్లాలోని గ్రామాలు, పట్టణాలు జిల్లా కేంద్రంతోపాటు దళిత, గిరిజనుల ఆధ్వర్యంలో ధర్నా, పొలికేక వివిధ రూపాలలో ధర్నాలు చేపట్టినవారికి మాంఛూఫెర్రర్ కూడా కృతజ్ఞతలుతెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుందుర్పి ఓబయ్య, సూరి, శేఖర్, నాగరాజు, దొడప్ప, సీఎం నరసింహులు, కొండయ్య, నాగమ్మ, శాంతి, తిప్పన్న, పద్మావతి, తాడిపత్రి ఓబులేసు పాల్గొన్నారు.

## 29 నుంచి నిడగల్లు శ్రీయోగా లక్ష్మీనరసింహ స్వామివారి జయంతి మహోత్సవ వేడుకలు

**– దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ నిర్వాహకులు**



**అమరాపురం,27,మనంన్యూస్:** ఇదే నెల 29నుండి అతి పురాతన మైన నిడగల్లు క్షేత్రం కొండలో వేసినశ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నట్లు దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. 29న బుధవారం ఉదయంగణపతి హోమం, నవగ్రహహోమంవిష్ణుసహస్రనామ హోమం శ్రీ సూక్త, పురుష సూక్త హోమంఅష్టోత్తర శత కలశ ఆరాధన మూర్తి హోమం పరివార దేవత హోమం సకృత్తు పూర్ణాహుతి, అనంతరం శ్రీలక్ష్మీనరసింహ వారి కళ్యాణం ,మహామంగళ ఆరతి మహా ప్రసాదం వితరణ. 30న గురువారం ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు, ప్రకారత్సవం(కరికెర బ్రాహ్మణ భక్తులచే),పూర్ణా హుతి,స్వామి వారి కళ్యాణోత్సవం శ్రీ వారి సేవాకర్తలు (శ్రీమతి దేవినేని పద్మ వతమ్మ,దేవినేని మోహన్ వారి కుటుంబ సభ్యులు) రాకెట్ల. శ్రీ అమ్మవారి తరపున సేవా కర్తలు శ్రీమతి ఆమిలినేని ఇక్షిత, అమిలినేని యస్వంత్ అమిదాల. మే 1న శుక్రవారం దేవినేనివంశస్తులచే వివిధహోమాలు,ప్రకారోత్సవం,తదితరపూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వై బవంగా నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. ఆగమ ప్రవీణులు,ప్రధాన అర్చకులు హరీష్,నరేష్ బట్టర్ లు స్వామివారి సేవా లో పాల్గొంటారన్నారు. కావున యావన్మంది భక్తజనులు అధికసంఖ్యలో పాల్గొనిస్వామి వారికృపకు పాత్రులు కావాల్సిందిగా దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు ప్రసన్న కుమార్,కార్యదర్శి రవిప్రకాష్,సభ్యులు కోరారు.

## తేదేపా అభిమాని గుండెపోటుతో మృతి



**బత్తలపల్లి, ఏప్రిల్ 27 మనం న్యూస్:** మండల కేంద్రములోని ఏస్సీ కాలనీకి చెందిన తెదేపాభిమాని బండారు పెద్దన్న(45) గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువుల పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, బత్తలపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతంగి హరి, మండలఏస్సీసెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, పళ్ళపోతల శ్రీరాములు, యూనిట్ ఇంచార్జ్మండలసదాశివ, బీఎల్వో పోతలక్క, శ్రీనివాస్, తదితరులు వెళ్లి నివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

## అన్నా క్యాంటీన్ల వారు సమయ పాలన, ఆహార నాణ్యత పాటించాలి

**అన్నాక్యాంటీన్ నోడల్ అధికారులు, సూపర్వైజర్లతో కమిషనర్ జస్వంత రావు సమీక్ష సమావేశం**

**అనంతపురం ఏప్రిల్ 27 మనంన్యూస్ప్రతినిధి** : అనంతపురం నగరంలోని అన్నా క్యాంటీన్ల వారు సమయపాలన, ఆహార నాణ్యతను పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత రావు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన నగరంలోని మూడు అన్నా క్యాంటీన్లకు సంబంధించిన నోడల్ అధికారులు, అన్నా క్యాంటీన్ల సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని అన్ని అన్నాక్యాంటీన్లు ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ లో 90శాతం పాజిటివ్ పర్సెప్షన్ను చేరుకోవడానికి నోడల్ ఆఫీసర్లు, అన్నా క్యాంటీన్ సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అన్నా క్యాంటీన్ వారు కచ్చితంగా సమయపాలన,ఆహార నాణ్యత,పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అన్నా క్యాంటీన్ కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. సమీక్ష సమావేశానికి నగరపాలక సంస్థ నోడల్ ఆఫీసర్లు డిఈ సుభాష్ చంద్రబోస్, ఏ.ఇ. ఇంచార్జి పురుషోత్తమ్, అన్నా క్యాంటీన్ ఆపరేషన్ మేనేజర్ ప్రభాకర్, డిస్ట్రిబ్యూషన్ ఇంచార్జ్ యోగేశ్వర రెడ్డి,మూడు అన్నా క్యాంటీన్ల సూపర్వైజర్లు హాజరయ్యారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

- కళ్యాణ కార్యక్రమాన్ని హాజరైన భక్తులు
- రథోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 27, మనంన్యూస్:** శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ అధ్యక్షులు చెన్నంశెట్టి జగదీష్, కార్యనిర్వాహణ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పూలతో అర్చకులు మకరందం కోనేటి ఆచార్యులు, భాను ప్రకాష్ అలంకరణ చేశారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవాన్ని జరిపించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అదేవిధంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు. తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.



# అనంతలో ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ ప్రారంభం

**సున్నా లాగిన్ ఫీజులు, రూ. 50 లక్షల వరకు తక్షణ రుణ మంజూరు**

**అనంతపురం, ఏప్రిల్ 27 మనంన్యూస్ :** ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ, ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఏబిహెచ్ఎఫ్ఎల్), తమ భారతదేశ వ్యాప్త పంపిణీ నెట్వర్క్ను విస్తరించే విస్తృత ప్రణాళికలో భాగంగా, అనంతపురంలో ఒక కొత్త శాఖను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో తమ కార్యకలాపాలను విస్తరించింది. ఈ శాఖ ప్రారంభంతో, ఆంధ్రప్రదేశ్లో ఏబిహెచ్ఎఫ్ఎల్ యొక్క మొత్తం నెట్వర్క్ 12 శాఖలకు పెరిగింది. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తమ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు, వినియోగదారులకు మరింతగా చేరువవుతుందని సంస్థ ఎండి సీఈవో పంకజ్ గాడ్గిల్ అన్నారు. అనంతపురంలో క్రమంగా పట్టణాభివృద్ధి జరుగుతోంది. స్వయం ఉపాధి, చిన్న వ్యాపార వినియోగదారుల పెరుగుదల కారణంగా సరసమైన గృహాలకు డిమాండ్ కూడా పెరుగుతోంది. ఈ కొత్త శాఖ, అందుబాటు ధరలలో మరియు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా గృహ రుణ పరిష్కారాలను అందించడం ద్వారా పెరుగుతున్న ఈ డిమాండ్ను తీర్చనుంది. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, ఏబిహెచ్ఎఫ్ఎల్ ఏప్రిల్ 27 నుండి మే 31, 2026 వరకు వర్తించేలా, ఎటువంటి లాగిన్ ఫీజులు లేకుండా రూ. 50 లక్షల వరకు తక్షణ రుణ మంజూరు సౌకర్యంతో కూడిన ప్రత్యేక ఆఫర్ను అందిస్తోంది. దీని ద్వారా ఈ కొత్త శాఖలలోని వినియోగదారులు మరింత వేగంగా, అందుబాటు ధరలో రుణ సదుపాయాన్ని పొందగలుగుతారని తెలిపారు.



# మహిళ బిల్లుపై బీజేపీ ది కపట ప్రేమ

**సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణ తుకారాం ఆగ్రహం**

**బళ్లారి, ఏప్రిల్ 27 మనం ప్రతినిధి :** మహిళా బిల్లుపై బిజెపి చూపిస్తున్న ఆసక్తి ఒక కపటప్రేమగా,బళ్లారిజిల్లా సండూర్ శాసన సభ్యురాలు శ్రీమతి అన్నపూర్ణ తుకారం నిప్పులు చెరిగారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దేశ మహిళలకుఏదోవలకబోస్తామని,మహిళాబిల్లు ప్రవేశపెట్టి, మహిళలకు రాజకీయంలో స్థానమా నాలు కల్పిస్తామని ప్రకటించడం కేవలం కుట్ర రాజకీయంగా అభివర్ణించారు. గతంలో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ రాజకీయరంగంలో మహిళలకు రిజర్వేషన్ విషయాలు ప్రస్తావించగా దాన్ని అడ్డుకుందని బిజెపి కాదా అని సూటిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికలలో అధికారాన్ని దక్కించుకోవడానికి కోసం బిజెపి చేస్తున్న ఒక కుట్రగా ఆమె అభివర్ణించారు. ఇలాంటి కుట్ర రాజకీయాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా తిప్పికొడుతుందని ఎందుకు సముచిత సమయంలో తమ పార్టీ జవాబిస్తుందని ఆమె పేర్కొన్నారు. దేశంలో మహిళలకు స్థానమానాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో శ్రమించి ఒదని ఎప్పటికీ మహిళలకు రిజర్వేషన్ కల్పిం చడంపై వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేయలేదన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. దేశ ప్రజలు ఎలాంటి కుట్ర రాజకీయాలను తిప్పికొడ తారని, బిజెపి మహిళా రిజర్వేషన్ బిల్లు పై చెప్పే కల్లి బొల్లి కబుర్లను వినే రోజులు ఏనాడో పోయా యని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంలో, బళ్లారి సిటీ మాజీ మేయర్, కార్పొరేటర్, రాజేశ్వరి సుబ్బరాయుడు,జిల్లామహిళా కాంగ్రెస్ నాయకులు కమలా మరిస్వామి,నాగమణి, ఆశాలత, మంజుల, తమీంమ్, కమలావతి, పద్మ, లతోపాటు పలువురు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు....వ్యాపారులకు జరిమానాలు



**అనంతపురం ఏప్రిల్ 27 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ జస్వంత రావు ఆదేశాల మేరకు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించేందుకు నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికరమన్నది దృష్టిలో ఉంచుకుని నగరంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసారు. నగరంలోని 4వ సర్కిల్ పరిధిలోని వేణుగోపాల్ నగర్, బస్టాండ్ ఏరియాలలో వ్యాపార దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు,తోపుడు బండ్ల వ్యాపారులు, తదితర వ్యాపార సంస్థల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 9 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యాపారులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రూ. 8,500 జరిమానా విధించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించి వాటిని మురికి కాలువలలో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి, పారిశుధ్య పనులు నిర్వహించడంలో కూడా ఇబ్బందులు తలెత్తు తున్నాయన్నారు. దీనివల్ల నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. అందువల్ల ప్రజలు, వ్యాపారులు, స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలనుఉపయోగించాలనికమీషనర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలకు నగర ప్రజలందరూ సహకరించి, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణానికి తోడ్పడాలని కమీషనర్ జస్వంత రావు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ శానిటేషన్ సెక్రటరీలు సాయి నాథ్,హరి, వెంకటయ్య,శ్రీదేవి వసుంధర, ప్రదీప్, ఇస్మాయిల్, భాస్కర్ మేస్త్రీలు నాగేంద్ర, మురళి, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## పునాది దశ నుంచే అభ్యసన పటిష్టంగా ఉండాలన్నే జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం



**అనంతపురం ఏప్రిల్ 27 మనంన్యూస్ ప్రతినిధి** : పునాది దశ నుంచే అభ్యాసన పటిష్టంగా ఉండాలనే జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డి.డబ్ల్యూ ఈ.ఓ. శశికళ తెలిపారు.అనంతపురం ఎస్.కె.యు రోడ్ లో గల వివేకానంద జూనియర్ కళాశాలలో సోమవారం ్ఞనజ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.ప్రీ ప్రైమరీ స్థాయిలోనే అభ్యసన పటిష్టం చేయడానికి మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, అంగన్వాడీ సూపర్వైజర్ లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కీ రిసోర్స్ పర్సన్స్ ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డి.డబ్ల్యూ, సి.డబ్ల్యూ, ఈ.ఓ. శశికళ పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమం ప్రాధాన్యతను తెలియచేశారు. ప్రతిఒక్కరు ఈ శిక్షణ లో శ్రద్ధగా విని తర్వాత మండల స్థాయిలో జరిగే శిక్షణలో అన్ని అంశాలు క్షుణ్ణంగా వివరించాలని తెలియచేశారు.జిల్లా సమగ్ర శిక్ష ఏ.ఎం.ఓ వేణుగోపాల్ మాట్లాడుతూ పిల్లల అభ్యాసనకు ప్రీ ప్రైమరీ దశ చాల ముఖ్యమైన దన్నారు. ఆ దశలో వారు నేర్చుకునే విధానం బాగా ఉంటే భవిష్యత్తులో వారి అభ్యసన పటిష్టంగా ఉంటుందన్నారు.కావున మండల స్థాయిలో అంగన్వాడీ టీచర్ల కు ఈ శిక్షణా ద్వారా పటిష్ఠమైన బోధనా విధానాలను అందించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. అలాగే సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష ఏ.ఎం.ఓ కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ డి.ఆర్.పి లు అందరూ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని అంతిమ లబ్ధిదారులో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కేపిఆర్ లు డి.ఆర్.పి లు పాల్గొన్నారు.



# ఇంధన సంక్షోభం ఏపీలోనే ఎందుకు ?



- పక్క రాష్ట్రాలైన తెలంగాణ కర్ణాటక తమిళనాడులో ఇంధన కొరత లేదు
- రాష్ట్రంలో మాత్రం డీజిల్ పెట్రోల్‌కు తీవ్ర కటకట
- పెట్రోల్ డీజిల్ కొరత లేదని స్టేట్మెంట్లు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- 70 శాతం బంకులలో నో స్టాక్ బోర్డులు దర్శనం
- రాష్ట్రంలో కొన్ని బంకులలో రేషన్ లెక్కన అమ్మకాలు
- అనంతపురంలో పెట్రోల్ డీజిల్ కోసం బారులు తీరిన జనాలు
- ప్రజలకు తక్షణమే పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి తీసుకురావాలి
- సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

**అనంతపురం ఏప్రిల్ 27 మనం న్యూస్ :** దేశంలో ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఒక ఏపీలోనే ఎందుకని అనంతపురం నగరంలో సిపిఐ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ప్రజలకు పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి తీసుకురావాలనినిరసనకార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని ఇంధన సంక్షోభం ఒక ఏపీలోనే ఎందుకు అని ప్రశ్నించారు పరుగు రాష్ట్రాలైన తెలంగాణ కర్ణాటక తమిళనాడులో కొరతలేదు కానీ మన ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఉందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ రాష్ట్రంలో జిల్లాలో 70 శాతం బంకులు నోట్ స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి అన్నారు. సామాన్య ప్రజలు విద్యార్థులు యువకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల లో బయటకు వెళ్లాలన్నా కూడా చాలామంది దగ్గర పెట్రోల్ లేదని ఇంటిదగ్గర వాళ్ళ పని నిమిత్తం కార్యక్రమాలు కూడా ఆపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు కొంతమంది విద్యార్థులు అయితే పెట్రోల్ లేనందువలన కళాశాలకు కూడా పోలినటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కొన్ని బంకులలో మాత్రం రేషన్ లెక్కన అమ్మకాలు జరుగుతున్నాయన్నారు బంకుల వద్ద కనుచూపు మేరకు జనాలు బారులు తీరారని తెలిపారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వమేమో పెట్రోల్ డీజిల్ కొరతలేదని పత్రికా స్టేట్మెంట్లు ఇస్తున్నారు కానీ డీలర్లు మాత్రం సరఫరా లేదంటున్నారు.. నిగా లేదు పరిష్కారం దిశగా చర్యలు లేవు సీఎం సీరియస్ అంటూ మీడియాలో కథనాలు. ప్రభుత్వం దృష్టిపెడితే 24 గంటల్లో సమస్యను చెక్కు పెట్టచ్చు,కానీకేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 4510 బంకులలో సగం పైగా మూతపడ్డాయి కొన్నిచోట్ల ఉన్న కొద్ది స్టాకును రేషన్ లెక్కన అందిస్తున్నారు. అందుకోసం పెట్రోల్ బంకుల దగ్గర జనాలు కనుచూపమేరకు బారులు తీరారు. లీటర్ పెట్రోల్ కావాలన్నా గంటల తరబడి వేచి చూడాల్సినటువంటి స్థితి అనంతపురంలో నెలకొంది. 44 డిగ్రీల ఎండలో సైతం పెట్రోల్ కోసం అనంతపురంలో జనాలు బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల బైకులకు కేవలం 200 రూపాయలకు మాత్రమే పెట్రోల్ పోస్తున్నారు ఎక్కువ అడిగితే పెట్రోల్ లేదని అంటున్నారని పేర్కొన్నారు. మొన్నటి వరకు కేవలం డీజిల్ కు మాత్రమే కొరత ఉంది కానీ ఈరోజు పెట్రోల్కు కూడా కొరత ఏర్పడింది అన్నారు. సుదుర్గ ప్రాంతాలకు వెళ్తున్న వారు ప్రయాణాలు ఆపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. రెండు రోజుల నుంచి రాష్ట్రంలో ఇంధన సంక్షోభం కొనసాగుతుంటే ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రపోతుంది సమస్య పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలు ఇంధన కొరతతో ఆందోళన చెందుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం కొరత లేదని మీడియా రూపంలో స్టేట్మెంట్లు ఇస్తున్నారు. జిల్లాలో తక్షణమే సామాన్య ప్రజలకు పెట్రోలు అందుబాటులోకి తీసుకురావాలని పెట్రోల్ బంకుల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్రాష్ట్రఅధ్యక్షులుసంతోష్కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి బుక్కరాయసముద్రం మండల సహాయ కార్యదర్శి ఆనంద్ నాయకులు హరికృష్ణ చిన్న తిరుపతయ్య సీనా మంజునాథ్ సమీర్నానితేజసాయి లక్ష్మీనారాయణ తేజ భార్గవ్ కార్తీక్ ఉమేష్ పాల్గొన్నారు.



# శప్తభూమిని నీటితో తడిపిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

- మారాల రిజర్వాయర్ నుంచి గుంజేపల్లికి నీటి విడుదల
- సహకరించిన మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి శ్రీరామ్ కృతజ్ఞతలు
- మా ప్రాంతం-మీ ప్రాంతం కాదు.. ఇది మన ప్రాంతం..ఎమ్మెల్యే సింధూర రెడ్డి



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 27 మనం న్యూస్:** జలయజ్ఞంగా మార్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్ నుంచి ముదిగుబ్బ మండలం గుంజేపల్లి చెరువుకు నీటిని విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా గుంజేపల్లి ప్రాంతంలో కనీసం తాగునీరు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో పరిటాల శ్రీరామ్ చొరవ తీసుకున్నారు. మారాల రిజర్వాయర్లో నీరు సమృద్ధిగా ఉన్న నేపథ్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి నీరు విడుదల చేయాలని కోరారు. మొదట మారాల ప్రాంతంలో ప్రజలు ఇబ్బంది పడతారని చెప్పినప్పటికీ.. హంద్రీనీవా ద్వారా నీరు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మంచి మనసుతో రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దీనికి ఒప్పుకున్నారు. దీంతో సోమవారం సాయంత్రం మారాల రిజర్వాయర్ నుంచి గుంజేపల్లి చెరువుకు నీటిని ఒక పండుగ వాతావరణంలో విడుదల చేశారు. దీనిపై రెండు ప్రాంతాల్లో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సాధారణంగా ఒక ప్రాంతంలో నీటిని మరో ప్రాంతానికి తీసుకెళ్తే.. ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తారని.. కానీ ఇక్కడ ప్రజలు ఎంతో మంచి హృదయంతో స్వాగతించారని అన్నారు. 2014 ముందు హంద్రీనీవా పనులు ముందుకు సాగక.. కేవలం డబ్బు కోసమే పనులు అన్న విధంగా అప్పటి నేతలు వ్యవహరించారన్నారు. ఆ తర్వాత హంద్రీనీవా నీటిని ఇటు కుప్పం అటు మడకశిర వరకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అప్పట్లో ఈ కాలువ నిర్మాణం వేగవంతం కావడానికి మంత్రులుగా ఉన్న పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీతలు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వారు ఆ రోజు తీసుకున్న చొరవ వలనే ఈరోజు మన ప్రాంతానికి ఇంత పెద్ద ఎత్తున నీరు వస్తోందన్నారు. తమ ప్రాంతానికి నీరు కావాలని అడిగిన వెంటనే పెద్ద మనసుతో ఒప్పుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మారాల ప్రాంత ప్రజలకు శ్రీరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక ప్రాంతానికి నీరు ఇస్తున్నామంటే కేవలం వ్యవసాయం, తాగునీటి సమస్య తీర్చడమే కాకుండా అక్కడ ప్రజల జీవన విధానం మారుతుందన్నారు. అనంతపురం జిల్లాను కరవు పట్టిపీడిస్తున్న సమయంలో చాలామందికవులు ఈప్రాంతాన్నిశప్తభూమిగా పరిగణించే వారని గుర్తు చేశారు. శప్తభూమి అంటే శపించబడిన భూమి అని అర్థం అని శ్రీరామ్ వివరించారు. అలాంటి శప్తభూమిని నీటితో తడిపి శాప విమోచనం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని అన్నారు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఎంత గొప్పవారో అని ..ఇక్కడ వారు వ్యవసాయం చేసేలా నీటిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతకన్నా గొప్ప వారని.. ఆయనకి ఎప్పటికీ ఈ ప్రాంతం రుణపడి ఉంటుందని శ్రీరామ్ అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... మాకు మా ప్రాంతం, మీ ప్రాంతం అన్న తేడాలు లేవని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న ఉద్దేశం మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరో ప్రాంతానికి నీరు ఇవ్వాలి అంటే అది చాలా కష్టమని.. కానీ గుంజేపల్లి ప్రాంతంలో ప్రజల కష్టాలు చూసి తాము ఒప్పుకున్నామన్నారు. ఆ ప్రాంతం కోసం శ్రీరామ్ పడుతున్న తపన గురించి ప్రత్యేకంగా చెప్పా లన్నారు. ఇటీవల తాను జడ్పీ సమావేశానికి హాజరైనప్పుడు మీ ఎమ్మెల్యేలు ఎక్కడ అని కొంతమంది ప్రశ్నించారని.. అయితే ఈ ప్రాంతానికి నీరు తీసుకురావడానికి ఎమ్మెల్యేలు ఎంత కృషి చేస్తున్నారో వారికి ఏం తెలుసు అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రితో ఇటీవల జరిగిన సమావేశంలో 90 శాతం సమయాన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చర్చించామన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని... అలాగే మా ప్రాంతంలో 190 చెరువులకు నీరు ఈ రెండేళ్లలోనే అందిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేశారని సింధూర రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన కుప్పం వరకు అన్ని ప్రాంతాలకు నీరు అందుతోందని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధిగా ప్రజలకు మంచి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మారాల రిజర్వాయర్ సామర్థ్యం 0.5 టిఎంసి అని ఇప్పటికే ఈ ప్రాంతంలో నీరు ఉండడం వల్ల భూగర్భ జలాలు సంవృద్ధిగా ఉన్నాయన్నారు. మన ప్రాంతంలో ప్రజలకి ఒక గొప్పతనం ఉందని... మన వద్ద ఉండి అవతలవారు ఏదైనా అడిగితే కచ్చితంగా సాయం చేస్తామన్నారు. ఇప్పుడు ఈ నీటి విషయంలో కూడా మనం అలాంటి సాయం చేశామన్నారు. మన ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మారాలకు నుంచి నీరు ఇచ్చామని రఘునాథరెడ్డి అన్నారు. ఈసారి మారాల రిజర్వాయర్ నుంచి నేరుగా నీరు ఇచ్చామని... అయితే వచ్చే ఏడాది నుంచి శాశ్వతంగా నీరు అందే విధంగా గసిక వారిపల్లి నుంచి కాలువ ఉండేలా చేస్తామని రఘునాథ్ రెడ్డి అన్నారు. ఒకే ప్రాంతంలో ఉన్న బుక్కపట్నం, మారాల వంటి రెండు అతిపెద్ద చెరువులు రిజర్వాయర్లకు నీరు అందిందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అని అన్నారు. గతంలో హంద్రీనీవా కాలువ కోసం తనతో పాటు పరిటాల సునీత ఎన్నో ప్రయత్నాలు చేశామన్నారు. గతంలో ఇక్కడున్న మాజీ ఎమ్మెల్యే అన్ని చెరువులకు నీరు అందిస్తామని గొప్పలు చెప్పేవారని... కానీ ఆయన చెరువుకు కాదు కదా కనీసం ఒక కుంట కూడా నింపలేదన్నారు. కచ్చితంగా వచ్చే రెండేళ్లలో పుట్టపర్తి ప్రాంతంలోని అన్ని చెరువులకు నీరు అందిస్తామని రఘునాథరెడ్డి అన్నారు. ఈ ప్రాంతం కోస్తా తరహాలో సాగు తాగునీటికి కొరత లేకుండా పచ్చని పంటలు కనిపిస్తాయని ఆయన స్పష్టం చేశారు.



# జిల్లాలో ఇంధన కొరత లేదు.. వదంతులు నమ్మవద్దు.. తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయి

- పెట్రోల్ బంక్ అవుట్ లెట్ల నందు స్టాక్ ఉండి వినియోగదారులకు సరఫరా చేయకుంటే సంబంధిత బంకులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- బల్క్ వినియోగదారుల కొనుగోళ్లపై నిఘా
- పెట్రోల్ బంకుల వద్ద నిరంతర పర్యవేక్షణకు రెవెన్యూ, పోలీస్ అధికారుల నియామకం
- పూర్తిగా డ్రైడ్ ఔట్ అయ్యే వరకు ఇంధన డీలర్లు వేచి చూడకుండా ముందుగానే ఇండెంట్ ఆయిల్ కంపెనీలకు పెట్టాలి
- సోషల్ మీడియాలో అపోహలను, వాస్తవాలను ప్రచారం చేయకండి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 27 మనం న్యూస్ :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా మరియు నిల్వలపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, డిఆర్ఓ మాలోల, మరియు జిల్లా సరఫరా అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లాలోని ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలోని కీలక అంశాలు చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఆందోళన అవసరం లేదు.. ఎవరూ ప్యానిక్ అవ్వొద్దు అని అన్నారు. జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ కొరత ఏమాత్రం లేదని, తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో సాధారణంగా రోజువారీ పెట్రోల్ విక్రయాలు 257 కిలోలీటర్లు ఉండగా, శనివారం నాటికి అది 466 కిలోలీటర్లకు (సుమారు 150 శాతం అధికం) చేరిందనీ, డీజిల్ రోజువారి సగటు విక్రయాలు 383 కిలోలీటర్ల నుండి 611 కిలోలీటర్లకు పెరిగాయనీ తెలిపారు. ఆదివారం కూడా పెట్రోల్ విక్రయాలు సాధారణం కంటే రెట్టింపు స్థాయిలో (539 కిలోలీటర్లు) జరిగాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఓఎంసీ ) ద్వారా సరఫరాను ఇప్పటికే 30 శాతం పెంచడం జరిగిందని అన్నారు. పెట్రోల్, డీజిల్ స్టాక్ ఉండదనే ఆందోళనతో వాహనదారులు ఒకేసారి పెద్ద మొత్తంలో ప్యానిక్ కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో 211 అవుట్ లెట్లలో 7 గత కొంతకాలంగా పనిచేయడం లేదు. మిగిలిన 204 ఔట్లెట్లకు గాను 16 అవుట్ లెట్లలో ఇంధనం డ్రైడ్ అవుట్ అయ్యాయని, 8 నుండి 10 గంటల్లోపు కంపెనీ అవుట్ లెట్ల నుంచి నిల్వలు పునరుద్ధరించబడతాయనీ, మిగిలిన వాటిలో యథావిధిగా ఇంధన డీలర్లు ప్రజలకు అందిస్తున్నారని, ప్రజలు, వినియోగదారులు ప్యానిక్ అవ్వవద్దని అన్నారు. జిల్లాలో డీజల్ మరియు పెట్రోల్ సంబంధిత అంశాలపై ఫిర్యాదు చేయదలచినవారు ఈ క్రింది కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లకు, టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరనీ విజ్ఞప్తి చేశారు.- సీసీసీ .8500292992 - 08554-220009 - 1800-425-8804 - 08554-234122 - 08554-231722 - 08554-239822ప్రజలు మరియు మీడియా వారు క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వదంతులు ఉంటే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. పెట్రోలియం చట్టం కింద లైసెన్స్ లేకుండా ఇంధనాన్ని నిల్వ చేయడం నేరం అని, భారీ పరిమాణంలో ఇంధనాన్ని కొనుగోలు చేసే వారిపై కమర్షియల్ టాక్స్ విభాగం ద్వారా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ మరియు పెట్రోలియం యాక్ట్, జీఎస్టీ యాక్ట్ వంటి చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు మరియు వాహనదారులు తదితర వినియోగదారులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులుగా జిల్లాలో సాధారణం కంటే 30 శాతం నుండి 40 శాతం అదనంగా ఇంధన సరఫరా జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు భయంతో (పనిచేయడం బైయింగ్ ) పెద్ద మొత్తంలో ప్యానిక్ కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం వల్లే బంకుల వద్ద రద్దీ కనిపిస్తోందని, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ఆయన స్పష్టం చేశారు. కొందరు బల్క్ వినియోగదారులు నేరుగా కంపెనీల నుండి కాకుండా, రీటైల్ అవుట్‌లెట్ల నుండి పెద్ద మొత్తంలో డ్రమ్ములు, బారెల్స్‌లో ఇంధనాన్ని తీసుకెళ్తున్నట్లు గుర్తిస్తే ఇలాంటి వారి వివరాలను, ఆధార్ మరియు ఇతర గుర్తింపు కార్డులతో సహా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని బంకు యజమానులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు మరియు పర్యవేక్షణకు ఒక రెవెన్యూ మరియు ఒక పోలీస్ అధికారిని 24/7 ప్రాతిపదికన నియమించమని తెలిపారు. వీరు బంకుల వద్ద రద్దీని క్రమబద్ధీకరించడమే కాకుండా, పారదర్శక సరఫరాను పర్యవేక్షిస్తారనీ, బల్క్ గా తీసుకెళ్లే వారి వివరాలు రిజిస్టర్ నందు నమోదు చేస్తారని తెలిపారు. దానిపై తగు విచారణ జరిపి బ్లాక్ మార్కెట్ తరలింపు వంటివి గుర్తిస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి పెట్రోల్ బంకు వద్ద మైకుల ద్వారా ప్రస్తుత నిల్వలు మరియు సరఫరా స్థితిగతులపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. తద్వారా వదంతులకు అడ్డుకట్ట వేయవచ్చని కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంకుల్లో నిల్వలు ఉండి కూడా అమ్మకాలు నిలిపివేసినా లేదా అక్రమంగా నిల్వ చేసినా ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ (ఈసీ యాక్ట్ ) కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి వారిపై జిఎస్‌టి మరియు ఆయిల్ కంపెనీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, అవసరమైతే లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలు, కార్లలో వచ్చే సాధారణ ప్రజలను, రైతులను అగ్రికల్చర్ మోటార్ వంటి వాటికి కొనుగోలుకు వచ్చే వారిని ఎలాంటి గుర్తింపు కార్డులు అడగవద్దని, వారికి అవసరమైన మేర ఇంధనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. ఆయిల్ కంపెనీలు కూడా తమ డిపోల ద్వారా సరఫరాను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ స్టాక్ పర్యవేక్షణ సంబంధిత ఆయిల్ కంపెనీలు, డీలర్లు జేసి కార్యాలయం, జిల్లా పౌర సరఫరాల శాఖకు ఎప్పటికప్పుడు వివరాలు పంపాలని, పూర్తి డ్రై అప్ కాక మునుపే సంబంధిత డీలర్లు ఆయిల్ కంపెనీలకు ఇండెంట్ పెట్టాలని సూచించారు. డీలర్లకి ఆయిల్ సప్లై, క్రెడిట్ అంశంపై ఆయిల్ కంపెనీలు ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. ప్రజలు మరియు మీడియా వారు క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చున్నారు. జిల్లాలో ఇంధన సరఫరాను ప్రభుత్వం పెంచిందని, కావున ప్రజలు భయాందోళనతో అవసరానికిమించిఇంధనాన్ని కొనుగోలు చేయవద్దన్నారు. వ్యవసాయ అవసరాల కోసం (పంపు సెట్లు వంటివి) తక్కువ పరిమాణంలో డీజిల్ తీసుకునే వారికి ఎటువంటి ఇబ్బందికలగకుండాచూస్తామన్నారు. ప్రభుత్వం యంత్రాంగం పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. స్టాక్ లేదనే భయంతో ప్రజలు ఒక్కసారిగా బంకులకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్కరు పెద్ద మొత్తంలో నిల్వ చేసుకోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఎక్కడైనా ఇంధనం అయిపోతే, గరిష్టంగా 7నుండి 10 గంటల వ్యవధిలో తిరిగి నింపేలా చర్యలు తీసుకుంటునా ్నమన్నారు. అత్యవసరపరిస్థితుల్లో ఉన్న అంబులెన్స్‌లు, పోలీస్ వాహనాలు మరియు ఫైర్ సర్వీస్ వాహనాల కోసం ప్రత్యేకంగా కొంత స్టాక్‌ను నిల్వ ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిల్వ ఉండి కూడా ఇంధనం లేదని చెప్పే బంకులపై మరియు అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు పోలీసులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా అదనపు స్టాక్‌ను సరఫరా చేయడానికి ఆయిల్ కంపెనీలతో (ఓఎంసిఎస్) సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు. సాధారణ స్థాయి కంటే 50 శాతం అదనపు క్వాంటిటీని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని, ఇంధనసరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరిం చారు. అనంతరం జిల్లాకలెక్టర్, జేసి పలు పెట్రోల్ బ్యాంకులను, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేసి, వినియోగదారులతో మాట్లాడి ప్యానిక్ కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# వైసీపీది బిసిల గళం కాదు రెడ్ల దళం

- వైసిపి బీసీ గళం పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు
- చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించిన పూల నాగరాజు




**అనంతపురం ఏప్రిల్ 27 మనం బ్యూరో :** బీసీల గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు వైసీపీ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్,వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, డైరెక్టర్లు టిడిపి నాయకులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పూల నాగరాజు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గళం పేరుతో వైసిపి రెడ్ల సభను ఏర్పాటు చేసిందన్నారు. కేవలం కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని విమర్శించడానికి ఈ సభను ఏర్పాటు చేశారన్నారు. బీసీలకు చట్టసభలలో అధిక ప్రాధాన్యత వచ్చింది కేవలం తెలుగు దేశం పార్టీలోనే అని తెలియజేశారు. చేనేతలకు, రైతులుకు ఉచిత విద్యుత్తు అందించమన్నారు. వడ్డెర్లకు మైనింగ్ లలో అధిక ప్రాధాన్యతను తెలుగుదేశం పార్టీ ఇచ్చిందన్నారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసిపి ఇలాంటి కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల చరిత్రలో బీసీలకు అనేక పదవులు అందించిందన్నారు. వైసీపీలోనే రెడ్ల పెత్తనం చేసిన సభకు బీసీ గళం అని పేరు పెట్టడం సిగ్గుచేటన్నారు. అసలు బడుగు, బలహీనవర్గాలకు గత ఐదేళ్ళలలో ఎవరెవరు అడుగడుగునా అన్యాయం చేశారో వారే నిన్నటి సభలో కనిపించారన్నారు. బడుగు బలహీనవర్గాలకు స్వాతంత్ర్యాన్ని రాయలసీమలో అణగదక్కినవారు నిన్న జరిగిన సభలో అతిథులుగా ఉన్నారన్నారు. జగన్ రెడ్డి బీసీలలో విషం చిమ్మడానికి సభ ఏర్పాటు చేశారన్నారు. సభలో అంబెద్కర్ , జ్యోతీబా పూలే గారి పక్కన జగన్, పెద్ధిరెడ్డి ఫోటోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యంగా 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను... 24 శాతానికి తగ్గించింది మీ జగన్ రెడ్డి ప్రభుత్వమే కదా అని పూల నాగరాజు నిలదీశారు. అసలు బీసీ సంక్షేమం గురించి జగన్ రెడ్డి ఏనాడైనా ఆలోచించాడా అని ఎద్దేవా చేశారు. దాడులు చేయించడం అక్రమ కేసులు పెట్టించడం.. లేదా హత్యలు చేయించడం.. ఇవే బీసీలకు జగన్ రెడ్డి చేసిన సంక్షేమం అని ఏద్దేవా చేశాడు. ఈ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు , విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి , బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిమెంట్ పోలన్న , టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన న్యాయం జరిగింది

ప్రజలు మరచిపోలేరని,అలాగే కొల్లు రవీంద్ర వంటి నాయకులను అరెస్ట్ చేసి రాజకీయ వేధింపులకు గురి చేసిన పరిస్థితులు గత పాలనలో చోటుచేసుకున్నాయని,ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం సుమారు 51 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించి అమలు చేస్తున్నారని ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, మంత్రివర్గం, కార్పొరేషన్లు మరియు ఇతర కీలక పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని,గత ఐదేళ్ల పాలనను ప్రస్తుత రెండు సంవత్సరాల పాలనతో పోల్చి చూస్తే ఎవరు బీసీలకు మేలు చేశారో ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని,తెలుగుదేశం పార్టీ బీసీల అభివృద్ధికి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, బీసీలను ఆర్థికంగా మరియు సామాజికంగా మరింత బలోపేతం చేయడమే పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. వైసీపీ నాయకులు టీడీపీపై అనవసర విమర్శలు చేయకుండా గతంలో చేసిన తప్పులకు బీసీలకు క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.



## జిల్లా కలెక్టర్‌ని కలిసిన నూతన అసిస్టెంట్ కలెక్టర్

### ప్రభుత్వ ఆదేశాలతో నూతన అసిస్టెంట్ కలెక్టర్ కి దాదాపు ఏడాది పాటు కొనసాగనున్న శిక్షణ



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాకి నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ సోమవారం విచ్చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని నూతన అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలతో దాదాపుఏడాది పాటు ఆయన జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా వివిధ శాఖల పనితీరు గురించి శిక్షణ తీసుకుంటారు.నూతనఅసిస్టెంట్‌కలెక్టర్ వివరాలు. స్వస్థలం : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకి చెందినవారు.విద్యాభ్యాసం : బిటెక్, ఐఐటి (బనారస్‌హిందూయూనివర్సిటీ),వారణాసి. 2025ఐ.ఏ.ఎస్ బ్యాచ్.ముస్సోరీ లోని లాల్‌బహదూర్‌శాస్త్రి నేషనల్‌అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఐ.ఏ.ఎస్. అధికారులశిక్షణసంస్థ)నుంచి ఫేస్1 శిక్షణపూర్తి చేసుకుని జిల్లాకు విచ్చేశారు.

## పరిశ్రమల అనుమతుల్లో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లాలో పరిశ్రమలస్థాపన,నిర్వహణకు ఇచ్చే సిపిఈ ( స్థాపన అనుమతి), సీటీవో (నిర్వహణ అనుమతి) ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం సరళీకరించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మరియు కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శశికళ కీలక వివరాలను వెల్లడించారు.పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా దరఖాస్తుల స్థితిని పారదర్శకంగా తెలుసుకోవచ్చు.పరిశ్రమల తీవ్రతను బట్టి రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ కేటగిరీలుగా విభజించి వేగంగా అనుమతులు జారీ. అర్హత ఉన్న పరిశ్రమలకు స్వయం చాలక పునరుద్ధరణ సౌకర్యం కల్పించడమైనది. నిర్ణీత గడువులోనే అనుమతుల ప్రక్రియ పూర్తి. అనుమతుల ప్రక్రియ మరింత వేగవంతం కావడానికి పారిశ్రామికవేత్తలు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 1. దరఖాస్తు సమయంలోనే నిర్ణీత ఫీజులను వెంటనే చెల్లించాలి. 2. అవసరమైన అన్ని ధ్రువపత్రాలను (డాకుమెంట్స్ ) పూర్తిస్థాయిలో జత చేయాలి. 3. నిబంధనల అనుసరణ నివేదికలను (కంప్లైయిన్స్ రిపోర్ట్స్ ) సకాలంలో సమర్పించాలి. 4. దరఖాస్తు చేసిన తర్వాత పదే పదే మార్పులు (చేంజెస్ ) చేయకుండా చూసుకోవాలి.పై అంశాలను దృష్టిలో ఉంచుకుని దరఖాస్తు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

## మాజీ మంత్రి నెట్టెం రఘురామ్‌ను కలిసిన ఎన్జీఎఫ్ సభ్యులు

**బత్తలపల్లి, ఏప్రిల్ 27 మనంన్యూస్:** మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు నెట్టెంరఘురామ్‌ను ఎన్జీఎఫ్‌సభ్యులుమర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విజయవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఎన్జీఎఫ్ వ్యవస్థాపకుడు, టిఎన్‌యుఎస్‌నాయకుడు నెట్టెం రామ్మూర్తినాయుడు, ఎన్జీఎఫ్ నాయకులునెట్టెంసూర్యనారాయణ( పప్పూరుసూరి),సర్వోదయకమిటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్‌శ్రీనివాస్‌లు నెట్టెం రఘురామ్‌నుకలిసి సత్కరించారు. ఎన్జీఎఫ్ సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.



## కూడేరులో పెట్రోల్ కొరతపై సిపిఐ రాస్తారోకో..



**కూడేరు ఏప్రిల్ 27(మనం న్యూస్) :** స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో పెట్రోల్ కొరత తీవ్రంగా మారడంతో సాధారణ ప్రజలు, వ్యవసాయ యంత్రాల వాహనదారులు, తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారుని. ఈ నేపథ్యంలో,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోసోమవారం మండల కేంద్రం లోని పెట్రోల్ బంక్‌ల వద్ద సిపిఐ నాయకులు నిరసన, రాస్తారోక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయిల్ పెట్రోల్,సరఫరా లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ సరఫరా సక్రమంగా జరగకపోవడం వల్ల రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. పేర్కొన్నారు. ఈ సందర్భంగా. డి. హెచ్ పి. ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె మల్లికార్జున సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్,కొరతనునివారించాలని డిమాండ్ చేశారు. నిల్వల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. పెట్రోల్ కొరత కొనసాగితే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐతాలూకా కార్యదర్శి చెన్న రాయుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కురుగుంట మలరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప, తాలూకా సహాయ కార్యదర్శి సుల్తాన్ రైతుసంఘము మండలకార్యదర్శి రమణ,వెంకటేష్ వ్యవసాయకార్మిక సంఘము మండలకార్యదర్శి ఖాసీంపీరా,సహాయకార్య దర్శి చంద్ర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కృతిమ కొరత సృష్టిస్తున్న పెట్రోల్ బంక్ యజమానులు

### - పేదవాడి నడ్డి విరుస్తున్న పాలకుల నిర్లక్ష్యం - సాకే వినయ్ కుమార్ ఆగ్రహం



**బత్తలపల్లి, ఏప్రిల్ 27 మనం న్యూస్:** బత్తలపల్లి మండలంలో కొనసాగుతున్న పెట్రోల్, డీజిల్ కొరతపై బహుజన సమాజ్ పార్టీ, ఎస్సీ జన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు డీప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు సాకే వినయ్ కుమార్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాకే కుళ్లాయప్ప ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్రంగా విమర్శించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలను బంకుల వద్ద గంటల తరబడి నిలబెట్టడం పాలనా వైఫల్యమని, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డీజిల్ లభించక బోర్లు, ట్రాక్టర్లు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నో స్టాక్ పరిస్థితులు కనిపించడం పర్యవేక్షణలోపాన్ని స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌పై చర్యలు లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆరోపించారు. నారాయణ స్వామి మాట్లాడుతు నిత్యావసర వస్తువుల సరఫరా చట్టం (అత్యావసర వస్తువుల చట్టం, 1955) ప్రకారం ఇంధనం వంటి కీలక వస్తువులను ప్రజలకు నిరంతరాయంగా అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ప్రజల జీవించే హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం రక్షించబడిన హక్కు అని, ఇంధన కొరత వల్ల ప్రజల జీవన విధానం దెబ్బతింటోందని అన్నారు. అక్రమనిల్వలు,బ్లాక్‌మార్కెట్‌చర్యలు చట్ట విరుద్ధమని, వీటిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. తక్షణమేఅన్ని బంకులలో ఇంధన సరఫరా పునరుద్ధరించాలని, బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులు మరియు అత్యవసర సేవలకుప్రాధాన్యతఇవ్వాలని,నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రాస్తారోకో, జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నారాయణస్వామి, బోయ ప్రసాద్, యసి జన సంఘం సంఘాల శీను, వ్యవసాయ కార్మిక సంఘం కుళ్లాయప్ప, భాస్కర్ రెడ్డితో పాటు బీఎస్పీ కార్యకర్తలు బాధితులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

### - ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ మరియు జడ్పి సీఈఓ నాగరాజునాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖలజిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 399 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ లో 216 అర్జీలను, 183 అర్జీలను ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించడం జరిగింది. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలనిఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంలోఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రతిరోజు అర్జీలపై అయా శాఖల జిల్లా అధికారులు మానిటర్ చేయాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా గడువు తీరిన అర్జీలను పరిష్కరించడం చేయాలన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీల పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామాపిడిసలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, హౌసింగ్ పిడి శైలజ, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారిజయకుమార్‌బాబు, డిసిఓ అరుణకుమారి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్‌రావు,కలెక్టరేట్‌సెక్షన్ సూపరిం టెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని పెట్రోల్, డీజిల్ బంకులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 27 మనంన్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఇండియన్, భారత్ ఆయిల్ పెట్రోల్, డీజిల్ బంకులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఆకస్మిక తలిఖీలు నిర్వహించారు. సోమవారం నగరంలోని విజయనగర్ కాలనీలో ఉన్న హెచ్పి ( శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఆటోమొబైల్స్ ) పెట్రోల్ బంకు ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేసి



రికార్డులను పరిశీలించారు. స్టాక్ వివరాలు రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా అంటూ వీఆర్వో, బంకు యాజమాన్యంతో ఆరా తీశారు. స్టక్ కావాల్సిన స్టాక్ ఇండెంట్ పెట్టారా.. ఏదైనా సమస్య ఉందా? ఈరోజు ఇండియన్ పెడితే ఈ పి సి ఎల్ నుంచి పెట్రోల్ డీజిల్ రావడానికి ఎంత సమయం పడుతుంది. ఎంత అమ్మారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కావాల్సిన స్టాక్ తొందరగా సప్లై వచ్చేలా చేస్తాం.. ఇండియన్ మీరు పెట్టాలి అమౌంట్ త్వరగా చెల్లించాలి అంటూ జిల్లా కలెక్టర్ బంకు యజమానులకు సూచించారు. వచ్చిన డీజిల్, పెట్రోల్ ఎటువంటి బ్లాక్ మార్కెట్ జరగకూడదు.. బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాలకు పెట్రోల్ డీజిల్ వేసేలా ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.



నగరంలోని శారద నగర్ లో ఉన్న భారత్ పెట్రోలియం బంకును ఆయన తనిఖీ చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ద్వారకా ఇండియన్ ఆయిల్ పెట్రోల్, డీజిల్ బంకులు ఆకస్మికంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలలో అసిస్టెంట్ కలెక్టర్ సుయష్ కుమార్, ఇన్చార్జి తాసిల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

– ఎఓ వీరనరేష్



**మడకశిర,ఏప్రిల్ 27,మనంన్యూస్:** గుడిబండ మండలం,పంచాయతీ కేంద్రమైన జమ్మలబండలోని రైతు సేవకేంద్రంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతు సేవా కేంద్రం,ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజులు శిక్షణలో భాగంగా తొలి రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు గుడిబండ మండల వ్యవసాయ శాఖ అధికారి వీర నరేష్ తెలిపారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ (పీఎండ్స్) లో కూడా 30 రకాల విత్తనాలను తొలకరి వర్షాలు వచ్చినపుడే వేయడం జరుగుతుందని అలా చేయడం ద్వారా తక్కువ వర్షానికి కూడా పంటలు వేసుకోవచ్చని అయన తెలిపారు.అలాగే పెల్లెటైజేషన్ పద్ధతిని ఎక్కువగా వర్షాధార పంటలలో వాడుతారని, ముఖ్యంగా ప్రధాన పంటలు కంది, గోరుచిక్కుడు, ఆముదం, అనప, సజ్జ. బయోడైవర్సిటీ లో భాగంగా 25 రకాలు పంటల విత్తనాలు వాడుతారన్నారు. ఈ పద్ధతిలో విత్తనానికి మొదటగా బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు . తర్వాత బంక మట్టితో 3 లేయర్లు వేసుకొని ఘనజీవామృతం పొడి 2 లేయరలుగా వేసుకొని చివరగా బూడిద వేసుకొని విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఇలా విత్తన శుద్ధి చేసిన విత్తనాలను పది నుంచి 12 గంటల వరకు నీడలో ఆరబెట్టి విత్తుకోవాలన్నారు. ఇలా విత్తుకోవడం వలన విత్తనం చెడిపోదన్నారు. విత్తనానికి ఎప్పుడైతే సరిపడా వర్షం పడుతుందో అప్పుడు విత్తనం మొలకెత్తడం జరుగుతుందన్నారు. ఈ ఆరు నెలల వ్యవధి కాలం లోపల ఈ విత్తనానికి ఎటువంటి పురుగులు కానీ తెగులు కానీ ఆశించవన్నారు. అలాగే విత్తనం కూడా జీవం కోల్పోదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు ఘన,ద్రవ జీవామృతం తయారీ,ఏటియం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, సీడ్ బాల్స్ ఏ విధంగా తయారు చేసుకోవాలి అని పూర్తిగా సిబ్బంది ద్వారా చేసి చూపించడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్ రమేష్ మాట్లాడుతూ పీయండియస్ ను ఎక్కువ మంది రైతులు వేసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టంగా వివరించారు. హాఫ్ మూన్ పద్ధతిని పొలాలు బీడుగా ఉండి వర్షాలు తక్కువగా ఉన్న పొలాల్లో అవలంబించడం జరుగుతుందన్నారు. ఈ పద్ధతిలో అర్ధ చంద్రాకారంలోమట్టికట్టలను వేయడం జరుగుతుందన్నారు. ఈ అర్ధ చంద్రాకారం 14 అడుగుల పొడవు, మట్టి కట్టా అర్ధ అడుగు ఎత్తు, వెడల్పు 2 అడుగులు, ఒక అడుగు గ్యాప్, కాలువ (గుంత ) 2 అడుగులు,ఆరు ఇంచుల లోతు గల గుంతలు తీసి ఈ మట్టిని అర్ధ చంద్రాకారంలో వేయడం జరుగుతుందన్నారు. ఇందులోనే డ్రాట్ ప్రూఫ్ మోడల్ వేసుకొని ఆము దము, పత్తి,కంది కూరగాయలు,ఆకుకూర పంటలు వేయడం జరుగుతుందన్నారు.ఈ పద్ధతి వలన నేలను సాగులోకి తీసుకురావచ్చున్నారు. అలాగే నేల కోతను కూడా అరికట్టవచ్చున్నారు.ఈ పద్ధతిలోఒకశాతం వాలుగా ఉన్న పొలంలో 70 వరకు అర్ధ చంద్రకారాలు, రెండు శాతం వాలుగా ఉన్న పొలంలో 200 వరకు అర్ధ చంద్రకారాలు, మూడు శాతం వాలుగా ఉన్న పొలంలో 350 నుంచి 400 వరకు చేయవచ్చునని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, మాస్టర్ ట్రైనర్ డివిజనల్ యాంకర్ రమేష్, మండల యాంకర్ రఘునాథ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , ఎఇఓ లు మంజుల, శారద, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో హిజ్రా మృతి

### వైరల్ అవుతున్న కిడ్నాప్ వీడియో

**అనంతపురం ఏప్రిల్ 27 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా తాడిపత్రిలో సోమవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది.మల్లిక అనే హిజ్రా రైల్వే గేటు పట్టాలపై శవమై కనిపించడం స్థానికంగా కలకలం సృష్టించింది. ఇది ముమ్మాటికీ హత్యేనని తోటి హిజ్రాలు ఆరోపిస్తున్నారు.ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు హిజ్రాలు ఆమెను ఆటోలో తీసుకెళ్లినట్లు సమాచారం. మల్లికనుఆటోలోతీసుకెళ్తున్నదృశ్యాలుస్థానికసీసీటీవీకెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలంలో డీజల్, పెట్రోల్ కొరత లేదు

– రూరల్ మండల తహసిల్దార్ మోహన్‌కుమార్

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 27, మనంన్యూస్ :** మండలంలో డీజల్, పెట్రోల్ కొతర లేదని, ప్రజలెవరూ ఆందోళన చెందవలసిన అవరసం లేదని అనంతపురం రూరల్ మండల తహసిల్దార్ మోహన్‌కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు భయాందోళన చెంది అవసరమైన దానికన్నా ఎక్కువ కొనుగోలు చేయడం వలన సాధారణ సప్లై కన్నా డిమాండ్ పెరిగిందన్నారు. అయినప్పటికీ పెట్రోల్ కంపెనీల నుండి 8గంటల లోపల పెట్రోల్ బంకులకు పెట్రోల్, డీజర్ చేరుతుందన్నారు. మండలం పరిధిలో 11 పెట్రోల్ బంకులు ఉన్నాయని, ప్రస్తుతం 3 పెట్రోల్ బంకులలో మాత్రమే డీజల్, పెట్రోల్ లేదని, అది కూడా 8గంటల లోపల సప్లై చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# ఏమయ్యా...టీడీపీ పెద్దమనుషులు బీసీ సభను అవహేళన చేస్తారా?




- బీసీలంటే అంత చిన్నచూపా?
- బీసీ సభను రెడ్ల సభయని కించపరచడం బీసీలను ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే
- సభకు సంబంధించి ఎజెండా బీసీలదే.. నాయకత్వం వహించింది కూడా బీసీలే
- బీసీలపై టీడీపీది కపట ప్రేమ..బీసీలకు మీరేం చేశారో చెప్పండి.. వైసీపీ హయాంలో చేసింది చూపిస్తాం
- టీడీపీ నేతలకు సవాల్ విసిరిన బీసీ సెల్ నేత రమేష్ గౌడ్

**అనంతపురం, ఏప్రిల్ 27 మనం న్యూస్ ప్రతినిధి :** ఏమయ్యా.. టీడీపీ పెద్ద మనుషులు, మీరు చేస్తే ఒకలా.. ఇతరులు చేస్తే మరోలా మాట్లాడటం సిగ్గులేదా ! వైసీపీ బీసీ గళం సభ విజయవంతం కావడంతో టీడీపీ నాయకులకు మింగుడు పడటంలేదని, బీసీలకు చేసింది ఏమీ లేకపోయినా.. బీసీ సభను రెడ్ల సభ అంటూ కించపరచడం సరికాదని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ధ్వజమెత్తారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో బీసీ గళం విజయంతంపై ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ నాయకులకు బీసీలంటే చిన్నచూపుగా చూడటం పరిపాటన్నారు. బీసీ గళం సంబంధించి ఎజెండా బీసీలదేనని, ఆ సభకు నాయకత్వం వహించింది బీసీ నాయకులేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. గతంలో టీడీపీ హయాంలో మంగళగిరిలో 'జయహో బీసీ' కార్యక్రమమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినప్పుడు బీసీ సభలకు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్‌కళ్యాణ్ వచ్చినప్పుడు కనపడలేదా.. మీకో న్యాయం, ఇతరులకో న్యాయమా.. ఇదెక్కడి చోద్యమంటూ పేర్కొన్నారు. బీసీల సభలకు ఇతర సామాజిక వర్గాలు రావడమనేది బీసీలకు మరింత బలాన్ని చేకూర్చినట్లు అవుతుందన్నారు. బీసీల పార్టీ అంటూ చెప్పుకుంటున్న తెలుగుదేశం పార్టీ.. బీసీలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. వైసీపీ హయాంలో బీసీలకు చేసిన మేలు ఏమిటో తాము చూపిస్తామన్నారు. కేవలం ఓటు బ్యాంకుగా బీసీలను వాడుకోవడమే టీడీపీకి తెలుసన్నారు.జిల్లా కేంద్రం అనంతలో పెద్ద ఎత్తున బీసీ గళం కార్యక్రమం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలకు తిరుగుబాటుగా బీసీలు హాజరై బీసీ గళం వినిపించారన్నారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం అయినందున కూటమి నాయకులకి కునుకు లేకుండా పోయిందన్నారు. టీడీపీ ఎంపీలు అంబిక లక్ష్మీనారాయణ, బి.కె పార్థసారథి, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు పూల నాగరాజులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీసీలను అవహేళన చేస్తూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా బీసీల పక్షాన మాట్లాడిన ఏ ఒక్క నాయకుడు టిడిపిలో లేరన్నారు. ఇప్పుడు వైసీపీ ఆధ్వర్యంలో బీసీ గళం అనే కార్యక్రమం నిర్వహిస్తే టిడిపి నాయకులు హేళనగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ గళం కాదు రెడ్ల గళం అని పెట్టుకోవాలన్నారు. అయితే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. అయితే ఆ కార్యక్రమంలో ఉన్న నాయకులు చంద్రబాబు, అచ్చం నాయుడు, పవన్ కళ్యాణ్ ను బీసీ యేనా అని ప్రశ్నించారన్నారు.. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు కనీసం జ్యోతిరావు పూలే పేరు పలకడం కూడా రాదన్నారు. అప్పుడు జయహో బీసీ అని కార్యక్రమాన్ని నిర్వహిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని, ఎటువంటి దుష్ప్రచారాలు చేయలేదన్నారు. బీసీ గళంలో బీసీలకు అండగా మాగళం కూడా వినిపిస్తామని వైసిపి నేతలు ఈ కార్యక్రమానికి వచ్చారన్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి నాయకుడు బిసి సమస్యలపైనే మాట్లాడారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు అన్ని విజయాలుగా న్యాయం చేశామన్నారు.. భారత రాజ్యాంగం పక్కనపెట్టి రెడ్ బుక్ పేరుతో రాష్ట్రంలో బీసీలపై ఇన్ని దాడులు జరుగుతున్నా.. మాట్లాడకుండా ఎందుకు మౌనం పాటించారో ఈ నాయకులే చెప్పాలన్నారు. బీసీలను మభ్య పెట్టేందుకే ఈ నాయకులు ఇలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీసీల న్యాయమైన డిమాండ్లను ఒక్కసారైనా మీరు పార్లమెంట్లో మీ గళం వినిపించారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం బీసీల గొంతు కోస్తుంది అని కాల్వ శ్రీనివాసులు మాట్లాడడం బీసీలను మోసం చేయడమేనన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకివచ్చాక బీసీలకు పెద్దపీట వేశారన్నారు. అనేక పదవుల్లో బీసీలకే ఎక్కువ శాతం సీట్లు కేటాయించి బీసీల అభివృద్ధికి తోడ్పాటును అందించారన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో బీసీలకు ఎన్ని పదవులు ఇచ్చారో చంద్రబాబు నాయుడు చెప్పాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50 ఏళ్లకే పింఛన్ అని చెప్పి ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ బీసీ గళం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి బీసీలకు సమచిత న్యాయం కల్పించాలనే ఉద్దేశంతోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని విధాలుగా ఆదుకున్నారన్నారు. బీసీలు ఎదగకూడదు ఇలాగే ఉండాలి అనే దూరంలోనే కూటమి నాయకులు ఉన్నారన్నారు. అనంతపురం నగరంలో జరిగిన బీసీ గళం కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీలు తరలివస్తే టిడిపి నాయకులకు ఇంత ఉలిక్కిపాటు ఎందుకో అర్థం కావడం లేదన్నారు. మీరు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే బీసీలకు క్షమాపణ చెప్పాలని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఈసీ సభ్యులు మీసాల రంగన్న మాట్లాడుతూ.. టీడీపీ నాయకులు చేయని పని యువ నాయకుడు బిసి రమేష్ గౌడ్ నాయకత్వంలో బీసీ గళం అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బీసీల సమస్యలు తెలియాలని ఈ కార్యక్రమానికి ఆహ్వానించామన్నారు. అనంతపురం జిల్లాలో ఇంతమంది టీడీపీ నాయకుల్లో బీసీలు ఉన్న ఏ ఒక్కరైనా బీసీల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బీసీలకు ఎప్పుడు అండగా నిలిచిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వి.రమణ మాట్లాడుతూ నగరంలో జరిగిన బీసీ గళం సభ విజయవంతం కావడంతో టిడిపి నాయకులకు వణుకు పుట్టిందన్నారు. బీసీ గళం కార్యక్రమం నిర్వహించి బీసీల సమస్యలు చర్చించామ న్నారు.మీరు వైసీపీ రెడ్డి దళం అన్నారు.. మరి తాను కూడా బీసీ గళం కాదు కమ్మ దళం అని చెబుతానన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీలకు ఎప్పుడు అండదండగానే ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వైయస్సార్ పార్టీ సాంస్కృతిక విభాగం జోనల్ ప్రెసిడెంట్ రిలాక్స్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న దాడులకు నిరసనగానే ఈ బీసీ గళం కార్యక్రమం పెద్ద ఎత్తునబీసీనాయకులుహాజరై విజయవంతం చేశారన్నారు. ఏ నాయకుడు బీసీ సమస్యలపై ఇలాంటి కార్యక్రమం నిర్వహించింది లేదన్నారు. అనేక జిల్లాల నుండి ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సెల్ నగర అధ్యక్షులు బోయ లక్ష్మన్న మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా అనేకమంది బీసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బీసీ గళం అనే కార్యక్రమా నికి పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఉన్నత పదవుల్లో ఉండి టిడిపి నాయకులు ఇలా మాట్లాడడం సిగ్గుగా ఉందన్నారు. వీరే బీసీలు అయ్యుండి ఇలా బీసీ లపైనే మాట్లాడడం తగదన్నారు. జిల్లాలో బీసీలపై అన్ని దాడులు జరుగుతున్నా అప్పుడు ఏమి చేశారు టీడీపీ నాయకులు.. నిన్న బీసీ గళం కార్యక్రమం విజయవంతం కావడంతో ఈ నాయకులకు వణుకు పుట్టిందన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు బెస్త వెంకటేష్, అంకె తేజ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. బీసీ గళం కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.... అనంతపురం నగరంలో ఆదివారం భారీ సంఖ్యలో బీసీ నాయకులు బీసీ గళం కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, అలాగే వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, వైసీపీ బీసీ సెల్ రాష్ట్రఅధ్యక్షులు,ఎమ్మెల్సీరమేష్‌యాదవ్,ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్సీ భరత్, మాజీమంత్రి, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీలు తలారిగంగయ్య,గోరంట్లమాధవ్, మాజీ ఎమ్మెల్సీ శివరాంరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ వసీం, మాజీ కార్పొరేటర్లు, బీసీ నాయకులు, కార్యకర్తలుహాజరై ఈకార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేసినందుకు వైసిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.




# హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు ప్రత్యేక వైద్య శిబిరం

**- క్లెఫ్ట్ లిప్ సమస్యలతో ఉన్న పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు**

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 27:** హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డిఈఐసి) లో డిఎంహెచ్ఓ, పిఓఆర్బిఎస్కే ఆదేశాల మేరకు బెంగళూరు మహావీర్ జైన్ హాస్పిటల్ సౌజన్యంతో 0-18 ఏళ్లలోపు పిల్లలకు క్లెఫ్ట్ లిప్, ప్యాలెట్ (పెదవి మరియు అంగిలి లోపాలు) కోసం ప్రత్యేక వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరు మహావీర్ జైన్ హాస్పిటల్ వైద్యులు (గ్రహణ మొర్రి) క్లెఫ్ట్ లిప్ పుట్టుకతో పెదవి అంగిలి లోపం ఉన్న చిన్నారులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరం అయినవారిని బెంగళూరు భగవాన్ మహావీర్ జైన్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. అనీమియా రక్తహీనతతో ఉన్న బాధితులకు పలు సూచనలు తెలిపి మాత్రలు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ , డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అపర్ణ, డాక్టర్ అనూష రెడ్డి , డి ఈ ఐ సి సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన

# ఉచిత వేసవిబడి నిర్వాహకులు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 27:** హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 28 వ సంవత్సరపు ఉచిత వేసవి బడిని మే నెల 1వ తారీకు నుండి ప్రారంభిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు కె.మాళప్ప హిందూపురం డి.ఎస్.పి మహేష్ ని సోమవారం డిఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇదే శుభ సందర్భంగా మే నెల 1 న జరుగు పూజా కార్యక్రమాలకు డీఎస్పీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సీఐ అబ్దుల్ కరీం,రూరల్ సిఐ కె. జనార్ధన్ ,మనం విలేకరి చాంద్ బాషా ఉన్నారు.

## శ్రీమత్ ఖాద్రి నరసింహస్వామి రథోత్సవ సుందరీకరణ పనులు ప్రారంభం



**-పాల్గొన్న ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసులురెడ్డి**

**కదిరి, ఏప్రిల్ 27 మనం న్యూస్:** కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచనలు మేరకు శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవం సుందరీకరణ ,మరమ్మతులు పనులు పచ్చిపులుసు సురేష్ (సూరి) ఆధ్వర్యంలో సోమవారం టీటీడీ కళ్యాణ మండపం నందు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు ఏ వి నరసింహ చార్యులు,ఏ డి పార్థసారథి చార్యులు,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్ డి ఓ

**కళ్యాణదుర్గం టౌన్ ఏప్రిల్ 27 మనం న్యూస్ :** డివిజన్ వ్యాప్తంగా అవసరాలకు తగినంత ఇంధనం అందుబాటులో ఉందని తెలిపారు.



రెండు పెట్రోల్ బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ లేకపోయినా, మధ్యాహ్నానికి అందుబాటులోకి వస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంధనం సరఫరా జరుగుతోందని చెప్పారు. కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 46 ఫ్యూయల్ స్టేషన్లు ఉన్నాయి. వాటిలో IOCL - 22, HPCL - 17, BPCL - 3, చీఖుఖుతీఖు -- 2 స్టేషన్లు ఉన్నాయి. మండలాల వారీగా బెలుగుప్ప (7), బొమ్మనహాళ్ (2), బ్రహ్మసముద్రం (1), డి.హీరేహాల్ (6), గుమ్మగట్ట (1), కళ్యాణదుర్గం (8), కంబదూర్ (6), కణేకల్ (6), కుందుర్పి (1), రాయదుర్గం (7), శెట్టూరు (1) స్టేషన్లు పనిచేస్తున్నాయి. డివిజన్‌లోని అన్ని రిటైల్ అవుట్‌లెట్ల వద్ద ఎ=ాలను నియమించి 24 గంటల పర్యవేక్షణ చేపడుతున్నారు. ఇంధన విక్రయాలపై నిరంతర నిఘా ఉంచుతూ, బల్క్‌గా కొనుగోలు చేసే వ్యక్తులు లేదా సంస్థలను గుర్తించి అలాంటి కొనుగోళ్లను నియంత్రిస్తున్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, ఆందోళన చెందకుండా తమ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు. అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.




## ఉచిత మొబైల్ బస్సు ఫెర్టిలిటీ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**కదిరి ఏప్రిల్ 27 మనం న్యూస్:** ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో,విశాఖపట్నం ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒయాసిస్ జననీ యాత్ర ఉచిత మొబైల్ బస్ ఫెర్టిలిటీ క్యాంప్‌ను కదిరి పట్టణం బాయ్స్ కాలేజ్ గ్రౌండ్ నందు సోమవారం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ వారు ఉచితంగా అనేక సేవలు అందిస్తున్నారనీ ఈ శిబిరం గురువారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో సంతానం కలగని తల్లిదండ్రులకు ఒక అరుదైన అవకాశం అన్నారు.గర్భధారణ సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్యకుంట వెంకట్ ప్రసాద్ తో పాటు డిఎస్పి శివ నారాయణ స్వామి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం

**గాండ్లపెంట, ఏప్రిల్ 27(మనం న్యూస్) :** గాండ్లపెంట మండలంలోని రెక్క మాను గ్రామం లో వెలి చలమల రోడ్డు మలుపు నందు ఉన్నటువంటి విద్యుత్ స్తంభాన్ని పక్కకు మార్చాల్సిందిగా ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో గుత్తేదారులు సిమెంట్ రోడ్ నిర్మాణాన్ని చేపట్టారు. అయితే ఇక్కడ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో మలుపు వద్ద విద్యుత్ స్తంభం అడ్డంగా ఉంది. దీంతో ఇక్కడ మలుపు వద్ద రాకపోకలకు తీవ్ర అడ్డంకిగా మారిందని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత ట్రాన్స్కో అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని పక్కకు మార్చాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



## వైకాపా గ్రామ బూత్ కమిటీల వింగ్ జనరల్ కార్యదర్శిగా బైపరెడ్డి నియామకం



**గోరంట్ల, ఏప్రిల్ 27 మనం న్యూస్ :** వైఎస్సార్సీపీ గ్రామ బూత్ కమిటీల వింగ్ జనరల్ కార్యదర్శిగా గోరంట్ల మండలం వానవోలు పంచాయితీ తాటిమాకులపల్లి గ్రామానికి చెందిన బైపరెడ్డి నియమితులయ్యారు. పార్టీ బలోపేతం దిశగా గ్రామ స్థాయిలో కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బూత్ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించడంలో బైపరెడ్డి కీలక పాత్ర పోషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భయపరెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి మాజీ మంత్రి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్‌కు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని బైపరెడ్డి తెలిపారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు బైపరెడ్డిని అభినందిస్తూ, ఆయన నాయకత్వంలో గ్రామ స్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## కోటి రూపాయల అవినీతిపై చర్యలు తీసుకోండి




**నార్పల మనం న్యూస్ ఏప్రిల్ 27:** మేజర్ పంచాయతీ నందు ఉపాధి హామీ పనుల్లో జరిగిన సోషల్ ఆడిట్ బృందం ఐడెంటిఫై చేసిన కోటి రూపాయల అవినీతిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ కు టిడిపి నాయకులు ఆకుల అనిల్, ఆకుల,తేజ పిజిఆర్ఎస్ నందు సోమవారం ఫిర్యాదు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్కు కోరారు. మేజర్ పంచాయతీకి పర్మినెంట్ కార్యదర్శిని నియమించి, గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన కార్యదర్శి అవినీతి చర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ కు స్థానిక టిడిపి నాయకులు ఆకుల అనిల్, తేజ ,కోరారు.

## సమతుల్య ఎరువులు వాడండి

**నార్పల మనం న్యూస్ ఏప్రిల్ 27 :** మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం 1 నందు రైతులకు సమతుల్య ఎరువుల వాడకంపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రేకులకుంట వ్యవసాయ పరిశోధన శాస్త్రజ్ఞులు కేసి నటరాజ్, డాక్టర్ వెంకట రమణ, అగ్రోమిస్ట్ లక్ష్మణ్ హాజరయ్యారు. మట్టిలో పోషకాలు సమతుల్యం ఉండే విధంగా ఎరువులు వాడాలని తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, పచ్చి రొట్టె ఎరువుల వాడకాన్ని పెంచి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని తెలిపారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించి పోషకాలు మట్టిలో ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకొని ఎరువుల వాడకం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి, ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య, రైతులు పాల్గొన్నారు.



## కొండ చుట్టూ గిరిప్రదక్షిణకు అనుకూలంగా రోడ్డు వేయాలి



**- ఎమ్మెల్యేకు వినతి**

**కదిరి రూరల్ ఏప్రిల్ 27 మనంన్యూస్:** రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి సమీ పంలో ఉన్న స్తోత్రాద్రి కొండకు భక్తుల గిరి ప్రదక్షణ కోసం రోడ్డు సౌకర్యం కల్పించి కొండపై మౌలిక సదుపాయాలు కల్పించాలని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి సేవా సమితి సభ్యులు సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఆయన నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కదిరి నియోజక వర్గాన్ని ప్రహ్లాద సమేత శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెయ్యాలనే మీ సంకల్పం అభినందనీయం.అందులో భాగంగానే శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు కాటమరాయుడుగా, కొండల లక్ష్మీ నారసింహుడుగా కదిరి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో (స్తోత్రాద్రి ) కదిరి కొండపై మొదటగా పాదం మోపారని ఖాద్రీపురాణంలో పేర్కొనబడింది.ఇటువంటి పవిత్రమైన ప్రదేశం స్తోత్రాద్రికి 15 నెలలుగా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతినెల పెద్దయెత్తున శ్రీ వారి భక్తులు గిరిప్రదక్షిణ చేస్తున్నారు.గిరి ప్రదక్షిణ సమయంలో సరైన రోడ్డు లేకపోవడం వల్ల మహిళలు , పిల్లలు , వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.గతంలో మీరు శ్రీ వారి గిరి ప్రదక్షిణకు విచ్చేస్తున్నటువంటి భక్తాదులకు కదిరి కొండ చుట్టూ రోడ్డు నిర్మిస్తామని తెలపడం జరిగిందన్నారు.మూడు సంవత్సరాల అనంతరం ప్రహ్లాద సమేత శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అంతరాలయ దర్శనం పునఃప్రారంభించడం నిజంగా ప్రతి భక్తునికి సంతోషాన్ని కలిగించింది. మీరు సహృదయంతో సాధ్యం అయినంత తొందరగా కదిరికొండ చుట్టూ రోడ్డు పనులు ప్రారంభించాలని,శ్రీ వారి ప్రహ్లాద సమేత అంతరాలయ దర్శనం సాయంత్రం పూట ఒక గంట పాటు పొడిగించాలని ఎమ్మెల్యేకు శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి తరపున వివతి పత్రం అందించడం జరిగిందనీ, స్పందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. అతి తొందరలో శ్రీ వారి భక్తుల సౌకర్యార్థం స్తోత్రాద్రి కదిరి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణకు అనుకూలంగా రహదారి నిర్మాణ పనులు చేస్తామని,శ్రీ వారి భక్తులకు సాయంత్ర సమయంలో కూడా ప్రహ్లాద సమేత అంతరాలయ దర్శనం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కుటాల లక్ష్మణతో పాటు సభ్యులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ నిల్వచేసి కుత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు, లైసెన్స్ రద్దు




**కుందుర్పి ఏప్రిల్ 27 మనం న్యూస్ :** ఎవ్వరైన పెట్రోల్ ,డీజిల్ బంకుల యాజమానులు స్టాకు నిల్వచేసినా, కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి వారిపైన చర్యలుతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని కుందుర్పి మండల తహశీల్దార్, దాసరి, ఓబులేష్ , స్థానిక యస్,ఐ, మహేష్ లు హెచ్చరించారు. సోమవారం రెవిన్యూ, పోలీసు అధికారులు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. మండల కేంద్రమైన కుందుర్పిలో కల మారుతి కిసాన్ సేవ రిటైల్ ఔట్లెట్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు వున్నాయని అన్నారు.,కానీ విటి కొరత వుందని వదంతులు ఏవ్వరు నమ్మవద్దని రెవెన్యూ పోలీసు అధికారులు పేర్కొన్నారు. కానీ పెట్రోల్ డీజిల్ కొరతలేదని వినియెగ దారులకు రెండు శాఖల అధికారులు విజ్ఞప్తి చేశారు., వినియోదారులు లెవ్వరు అవసరానికి మించి పెట్రోల్ మరియు డీజిల్ కొనుగోళ్లు చేయరాదని వివరించారు. అంతే కాకుండా కృత్రిమ కొరత సృష్టించకూడదని చెప్పారు. ఎవరైనా పెట్రోల్ బంకుల యజమానులు స్టాకు నిల్వచేసినా, కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి వారిపై చట్టా రీత్యా చర్యలతో పాటుగా లై సెన్సు రద్దు చేస్తామని,కుందుర్పి మండల తహసిల్దారు,దాసరి, ఓబులేష్ మరియు కుందుర్పి మండల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, జి, మహేష్ లు తెలియజేశారు.

## బీసీలపై వైసీపీ వైఖరిపట్ల తీవ్ర విమర్శలు

**– టిడిపి రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ**



**పుట్టపర్తి ఏప్రిల్ 27 మనం న్యూస్ :** బీసీల సంక్షేమంపై వైయస్సార్సీపీ పార్టీకి మాట్లాడే అర్హత లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ఓడిపోతే కానీ బీసీలు గుర్తుకు రావడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, అనేక సంక్షేమ పథకాలు అమలు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. బీసీల హక్కులు, అభివృద్ధి విషయంలో వైసీపీ పూర్తిగా విఫలమైందని అన్నారు. బీసీలకు రక్షణగా నిలిచే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ఈ దిశగా యువ నాయకుడు నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు.వైసీపీ పాలనలో బీసీలు అనేక విధాలుగా నష్టపోయారని, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి దెబ్బతిన్నదని ఆరోపించారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సిజి. ప్రాజెక్ట్ పూడిక తీతతో రైతాంగానికి సహకారం

**– కలెక్టర్‌ను కలిసిన ఏపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు**

**కదిరి, ఏప్రిల్27మనం న్యూస్:** సత్యసాయి జిల్లా పరిధిలోని సి.జి. ప్రాజెక్ట్‌లో పేరుకుపోయిన పూడిక (సిల్ట్) తొలగింపు విషయమై సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ఏపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గులూరు ఆంజనేయులు జిల్లా కలెక్టర్ కు సీజీ ప్రాజెక్టు పూడిక తీతపై అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్‌లో భారీగా పేరుకుపోయిన పూడిక కారణంగా నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని, దీనివల్ల రైతులకు సాగునీరు సరఫరా లో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. వెంటనే పూడిక తీత పనులు చేపట్టి ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే , సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యను అత్యవసరంగా పరిగణించి అవసరమైన చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా అధికారులు ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆంజనేయులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ అశ్రఫ్, సోకదాలిఖాన్, బావ ప్రకృద్దీన్, ఇర్ఫాన్,మాసూద్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల బిల్లులు వెంటనే చెల్లించాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప**



**కదిరి రూరల్ ఏప్రిల్ 27 మనం న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల పెండింగ్ బిల్లుల ను వెంటనే చెల్లించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప డిమాండ్ చేశారు . సోమవారం రూరల్ పరిధిలోని కదిరి మండలం ఎర్రదొడ్డి గంగమ్మ దగ్గర రాందాస్ తాండ గుట్టలలో జాతీయగ్రామీణ ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో పనులు చేస్తున్న కూలీలతో ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప ఉపాధి కూలీలతో మాట్లాడుతూ పెండింగ్ ఉన్న బిల్లులుచెల్లించి ,మౌలిక సదుపాయాలు కల్పించాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలన్నారు. ప్రతి గ్రామంలో కరువు పని గ్రామీణ ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో ఉపాధి కూలీలకు ఎండాకాలం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మండే ఎండలో ఉపాధి కూలీలు పనిచేస్తూ వడదెబ్బకు గురవుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. అనేక ప్రాంతాల్లో కూలీలకు కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల వారి ఆరోగ్యం, ప్రాణ భద్రత ప్రమాదంలో పడుతున్నది. ప్రధాన సమస్యలు ఎన్ఎంఎంఎస్ ప్రోగ్రోస్ ఫోటోలు టైమింగ్ ఉదయం8:30కి పెంచాలి. ఉపాధి కూలీలకు రావలసిన వేతనాలు పెండింగ్‌లో ఉన్న తక్షణమే ఇవ్వాలని పనిస్థలాల్లో త్రాగునీరునీడ టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్లు అందుబాటులో లేకపోవడం, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి వేడి నివారణ సదుపాయాలు లేకపోవడం గ్రామీణ ఉపాధి చట్టం ప్రకారం కల్పించాల్సిన హక్కులు అమలు చేయడం లేదన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో సంబంధిత మండల అధికారులకు తక్షణమే తెలియజేయడం జరుగుతుందని,అలాగే జిల్లా కలెక్టర్ మరియు పీడీ దృష్టికి కూడా ఈ విషయాలు తీసుకువెళ్లడం జరిగింద న్నారు. ప్రతి పనిస్థలంలో త్రాగునీరు, నీడ, మెడికల్ కిట్ తప్పనిసరిగా కల్పించాలి. వడదెబ్బ నివారణ కోసం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. ఉపాధి కూలీల ప్రాణ భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ఉపాధి చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎండాకాలమంతా ఉపాధి కూలీల పనిస్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తూ కూలీల ప్రాణాలు కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా సమితి ఉపాధి కూలీలతోనే మమేకమవుతామని తెలిపారు.గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలు, మండల స్థాయిలో మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడం జరుగుతోంది. కూలీల డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము. కూలీల హక్కుల సాధన కోసం, వారి ప్రాణ రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉపాధి కూలీలు ఆదినారాయణ రమణ నాయక్ తిరుపాల్ నాయక్ బాలు నాయక్ తదితరులు పెద్ద ఎత్తున ఉపాధి మహిళా కూలీలు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు... ఆర్కేపై చర్యలు తీసుకోవాలి

**–జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేసిన వైఎస్సార్‌సీపీ నేతలు**



**పుట్టపర్తి, ఏప్రిల్ 27 మనం న్యూస్:** మహిళల గౌరవానికి భంగం కలిగించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ జర్నలిజం ముసుగులో రాధాకృష్ణ విలువలను దెబ్బతీస్తూ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం ఆయన సంస్కారహీనతకు నిదర్శనమని విమర్శించారు. సోషల్ మీడియాలో కూడా విషప్రచారం చేస్తూ సమాజంలో అలజడి సృష్టిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. హిందూపురం సమన్వయకర్త దీపికా, పెనుకొండ పరిశీలకురాలు చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ... మహిళా లోకాన్ని అవమానించిన రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, అత్తర్ చాంద్ బాషా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ నియామకాల్లో వివాదం... హిందూపురంలో ఏరుకుల సమితి నిరసన



**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 27.:** హిందూపురం ఐసిడిఎస్ కార్యాలయం ముందర ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కె.బి.శంకరయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. హిందూపురం పట్టణపరిధిలోని 20 వార్డ్ బోయపేట 1 అంగన్వాడి సహాయకురాలి నియామకం లో లొసుగులు సిడిపిఓ వరలక్ష్మి అన్ని తప్పుల తడక గా నమోదు చేసి తప్పుడు మార్కులు, వి.మంజుల అను ఆమె ఎస్టి ఎరుకల అయితే బిసి – ఏ గా నమోదు చేయ డం అన్ని సర్టిఫికెట్స్ లు సమర్పించిన కూడా మార్కులు తక్కువగా వేయడం బోయపేట 1 సెంటర్ కి సంబంధించిన వారిని కాకుండా వేరే వార్డు వారికి అవకాశం కల్పించడం ఇలా అనేక సమస్యలు ఆమె దృష్టికి వెళ్ళాలి, ఎన్ని సార్లు కార్యాలయం చుట్టు తిరిగిన అందు బాటులో లేక పోవడం ఫోన్ చేసిన తీయకుండా నిర్లక్ష్యం వహించడం ద్వారా కార్యాలయం ముందర బాధిత మహిళా ఎరుకల బారతి ఆమె ముగ్గురు పిల్లలతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిశీది, ఈ ధర్నా లో ముఖ్యమైన డిమాండ్స్.

1.రెగ్యులర్ సిడిపిఓ ని నియమించాలి.
2.వివరాలను తప్పుల తడగా నమోదు చేసి, అర్హత వున్న ఎరుకల భారతికి అన్యాయం చేసిన సీడీపీఓ వరలక్ష్మి మీద శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.
3.కలెక్టర్ మరియు పిడి పునం పరిశీలించి ఎరుకల భారతికి న్యాయం చేయాలి వీటిని వెంటనే పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకొని ఎరుకల భారతి కి న్యాయం చేయకపోతే మరింత ఉద్రుతశీగ నిరసన మరియు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేద్రి వెంకటరమణ,హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకటేష్, తాలుక అధ్యక్షులు కొత్తపల్లి హనుమంతరాయప్ప, ఎరుకల యువత మంజునాథ్, మొలోజ్ శ్రీనివాసులు, బెల్బాటం బాబు, బాబావలి తదితరులు పాల్గొన్నారు.